SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

అంబేశ్వర ఆయుర్వేదఫార్మసీ (రిజిస్టర్డు)
సర్వరోగ తురసాయనం
రక్తవృద్ధి బలము చేకూర్చు దివ్యమూలికా ఫలరసాయనం
కడుగునకునేడే వాయిండి
హైదరాబాదు మారుబేరు
పరిణామశూలహరి
పరిణామశూలలకు దివ్యౌషధము
250 సంవత్సరాల ఆయుర్వేద వైద్యపద్ధతులు లభించును

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 109

కవిరాజ్ యన్.యన్. సేన & కంపెనీ
కలకత్తా నాలుగేండ్లుగా తయారు చేయబడిన ప్రశస్తమైన
కస్తూరి రసాయన
ఉపయోగము, ఉత్సాహము కలిగించును
కవిరాజ్ యన్.యన్. సేన & కంపెనీ కలకత్తా-1
అక్కి ట్రేడ్ సర్వీస్ పి.బి.నెం. 116, విజయవాడ-1

విజయవాడ, సోమవారం 19-7-1965 THE ANDHRA PATRIKA MORNING * * 6 పుటలు : 8 పైసలు

"రాష్ట్రంలో డెయినేజీ స్కీముల ఖర్చులో సగం వృధా"

జిల్లా కలెక్టర్ల, పరిషత్తు అధ్యక్షుల సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విమర్శ

రష్యన్లు తయారు చేయబడిన "రోదసీకేంద్రం" నమూనా. లేబొరేటరీ, గార్డెన్ వగైరాలతో గాలి చొరకుండా సీలుచేయబడిన విభాగాలు ఇందులో చూడవచ్చు. గ్రహాలతో సంబంధాలు పెట్టుకునేందుకు వీలుగా రాడార్ రక్షణను, అంతరిక్ష నౌకలతో సంప్రదించేందుకు ఏర్పాట్లు చేయబడివుంటవి. ఈకేంద్రంలో కంట్రోల్ డెస్కుకూడా వుంటుంది.

ఒరిస్సాలో ఎన్నికలు 1966 మేలో జరగవచ్చు

రాష్ట్రప్రభుత్వ సూచన

భువనేశ్వర్, జూలై 18 : ఒరిస్సా శాసన సభకు మధ్యంతరం ఎన్నికలు జరగడమంటూ జరిగితే 1966 మే నెల అందుకు అనువైనదని ఒరిస్సాప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేసిందని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

1961 జూన్‌లో ఒరిస్సా శాసనసభకు ఎన్నికలు జరిగాయి. 1966లో తిరిగి ఎన్నికలు జరగవలసి వున్నవి. అవి ఏ నెలలో జరిగితే మంచిదో మూడు నెలలాలు కిందట కేంద్ర ఎన్నికల సంఘం ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరింది. 1966 ఆగస్టు 22 నాటికి ఇప్పటి శాసనసభ పదవీకాలం పూర్తి అవుతుంది.

ఆలీఘర్ వ్యవహారాలు

న్యూఢిల్లీ, జూలై 18 : ఆలీఘర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఆలీయావర్ జంగ్ నిన్న ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు. వీరు విశ్వవిద్యాలయ వ్యవహారాలను గూర్చి చర్చించినట్లు తెలుస్తోంది.

పంచాయతీ సంస్థలు ప్రజల అభిమానం చూరగొనే కృషి చేయాలని హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 18 :

రాష్ట్రంలో మురుగుపారుదల పథకాలపై వెచ్చించేసొమ్ములో సగం వృధా అవుతున్నదని జిల్లాపరిషత్తు అధ్యక్షులు, జిల్లా ఉద్యోగులు పరస్పర సహకారంతో కృషిచేసినట్లయితే దీనిని నిరోధించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేటి ఉదయం ఇక్కడ జూబిలీ హాలులో జిల్లాకలెక్టర్లు, జిల్లాపరిషత్తు, పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు అని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేశారు. పంచాయతీ సంస్థలకు భవనాలు నిర్మించే పర్వ ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా దానికి, రోడ్లు వేయడానికి ఉన్నామనే అభి చేయడంలో మనం ఇంతవరకు సఫలీకృతులు ప్రాయానికి లభితంగా ఉండాలని ముఖ్యలము కాలేకపోయినందుకు ముఖ్యమంత్రి మంత్రి విజ్ఞప్తిచేశారు. ఈ సంస్థలు ప్రజల విచారం వ్యక్తపరిచారు.

సంపూర్ణ సహకారం పొందేందుకు కృషిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రజలను ఉత్తేజితులను చేయాలని ఉద్బోధించారు. పంచాయతీరాజును జయప్రదం చేసేందుకు ప్రజల అందదండలు, సహకారం పొందేందుకు పంచాయతీరాజ్య సంస్థలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

పంచవర్ష ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా చేసేందుకు సర్వవిధాలా కృషిచేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "ప్రజల అండదండలు పొందేందుకుగాను జిల్లాపరిషత్తులు,పంచాయితీసమితుల అధ్యక్షులు తమ కార్యాలయాలలోనికే, బయట ప్రాంతాలలో ఎక్కువకాలం గడపాలి. చిన్న ఉద్యోగులనుకూడా గౌరవ భావంతో చూడాలి. అధికారులతో స్వతంత్ర యోచనను ప్రోత్సహించాలి. సమస్యలను వివిధ కోణాలనుంచి పరిశీలించకుండా ఏ మంత్రి అయినాసరే అధికారుల అభిప్రాయాన్ని తోసివుచ్చే పద్ధతికి నేను వ్యతిరేకిని".

పెక్కుమంది అధికారులతో ప్రతిదానికి "అవును" అని సమాధానమిచ్చే మనస్తత్వం పెరిగినందుకు ముఖ్యమంత్రి విచారించారు. జిల్లా అధికారులు పరిషత్తు అధ్యక్షుల పర్యవేక్షణలోనే ఉండాలని కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే చేసిన సూచన గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి అన్ని విషయాలకు తరచు శాసనాలు చేయడం వాంఛనీయం కాదన్నారు.

రాష్ట్రంలో కలెక్టర్లు, జిల్లా పరిషత్తు అధ్యక్షుల మధ్య సద్సంబంధాలు పరిరక్షింపబడి ఉన్నందుకు ముఖ్యమంత్రి హర్షం వెలిబుచ్చారు.

పంచాయితీరాజు పాలనను చెడుకడుగు పడకుండా తాము విద్యాసంస్థలకు భవనాలు నిర్మించ వర్ష ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా చేయడానికి ఉన్నామనే అభి ప్రాయానికి లభితంగా ఉండాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. ఈ సంస్థలు ప్రజల సహకారం పొందేందుకు కృషిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రజలను ఉత్తేజితులను చేయాలని ఉద్బోధించారు. పంచాయితీరాజును జయప్రదం చేసేందుకు ప్రజల అందదండలు, సహకారం పొందేందుకు పంచాయితీరాజ్య సంస్థలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

పంచవర్ష ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా చేసేందుకు సర్వవిధాలా కృషిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రజలను ఉత్తేజితులను చేయాలని ఉద్బోధించారు. పంచాయితీరాజును జయప్రదం చేసేందుకు ప్రజల అందదండలు, సహకారం పొందేందుకు పంచాయితీరాజ్య సంస్థలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

పంచవర్ష ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా చేసేందుకు సర్వవిధాలా కృషిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రజలను ఉత్తేజితులను చేయాలని ఉద్బోధించారు. పంచాయితీరాజును జయప్రదం చేసేందుకు ప్రజల అందదండలు, సహకారం పొందేందుకు పంచాయితీరాజ్య సంస్థలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

పంచవర్ష ప్రణాళికలను ప్రజల ప్రణాళికలుగా చేసేందుకు సర్వవిధాలా కృషిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రజలను ఉత్తేజితులను చేయాలని ఉద్బోధించారు. పంచాయితీరాజును జయప్రదం చేసేందుకు ప్రజల అందదండలు, సహకారం పొందేందుకు పంచాయితీరాజ్య సంస్థలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

మణిపూర్ ఆర్థికమంత్రి రాజీనామా

ఇంఫాల్, (మణిపూర్), జులై 18 : మణిపూర్ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అథికోంగ్ దాయ్‌హా నేడు రాజీనామా సమర్పించారు. ఆ రాజీనామాను ఆమోదించడం జరిగింది.

రష్యా రాకెట్ బలం పట్ల అమెరికా ఆసక్తి

వాషింగ్టన్, జులై 18 : రష్యా మొదట ప్రయోగించిన 12 టన్నుల బృహత్తర ఉపగ్రహంకన్నా, దానిని కక్ష్యలో ప్రవేశపెట్టిన అపారశక్తివంతమైన రాకెట్ విషయంలోనే అమెరికా అధ్యక్షుడు జాన్సన్, సెనేటర్లు, శాస్త్రవేత్తలు ఇతోధిక ఆసక్తిని వ్యక్తపరుస్తున్నారు.

రాకెట్ల విషయంలో రష్యా కృషి ఫలప్రదమైనట్లు కనిపిస్తున్నదనీ, అమెరికా వెనకపడకుండా ఉండాలంటే త్వరితగతిన కార్యక్రమాలను నిర్వహించవలసి ఉన్నదనీ, సెనేటర్ క్లింటన్ అండర్సన్ అన్నారు.

తత్వాన్ని అవగాహన చేసుకోవలసిందని, ముఖ్యమంత్రి పంచాయితీరాజ సంస్థల అధ్యక్షులను కోరారు. అధికారోద్యోగులకుకూడా వీరు ఇప్పుడు విశేష కృషి చేయవలసి ఉందని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య సాధనకు పంచాయితీరాజ పాలన ఒక్కటే మార్గమని, కాబట్టి ఈ సంస్థల అధినేతలు ఇందుకు తాము ప్రముఖపాత్ర నిర్వహించవలసి ఉన్నదనే విషయాన్ని గుర్తించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

జిల్లా అధికారులపై పరిషత్తుల అధికారం

— కేంద్ర మంత్రి శ్రీ డే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 18 :

జిల్లా అధికారులను, జిల్లాపరిషత్తు అధ్యక్షుని అజమాయిషీలోను పర్యవేక్షణలోను వుంచాలని కేంద్ర సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే నేడిక్కడ సూచించారు.

స్థానిక సంస్థల సమావేశాలు అధ్యక్షత వహించేభారం కలెక్టర్లపై పడిందని, అందువల్ల వారు తమవిధులను సాగించుకొనేందుకు అసాధ్యంగా వుండగలదని శ్రీ డే అన్నారు. జిల్లా అధికారులను జిల్లా పరిషత్తుల అజమాయిషీ కిందకు తీసుకువచ్చే మార్గంకోసం యోచించడం అవసరమని ఆయన అన్నారు.

గ్రామ స్థాయిలో పరిపాలనా నిర్వహణ విషయంలో వ్యక్తిగత శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా కలదని ఆయన చెప్పారు. పంచాయతీ సమితి, గ్రామ పంచాయితీ అధ్యక్షు, ఉపాధ్యక్షులు ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించాలని శ్రీ డే పేర్కొన్నారు.

అన్నేయు దేశాన్ని ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నదని శ్రీ డే వివరిస్తూ, సమస్యల పరిష్కారానికి ఇతోధిక కృషి, సేవా తత్పరత అవశ్యకమని తెల్పారు. భారత దేశానికి అవసరమైన ఉత్తమ నాయకత్వం కొరవడుతున్నందుకు ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. శ్రీ డే తమ ప్రసంగంలో ఇలాన్నారు: "భారత దేశాన్ని పరిరక్షించే నాయకత్వాన్ని తయారు చేయాలి. పరిపాలనను పటిష్టం చేసి మెరుగు పరచే సమర్థత కృషికి ప్రజల సహకారంకావాలి. పంచాయతీ రాజ్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లు మార్గదర్శకం కావడం హర్షదాయకం. ఈ విషయంలో మిగిలిన రాష్ట్రాలు మెరుగుపడుతున్నాయి. మరి కొన్ని సంవత్సరాలపాటు మార్గదర్శక పాత్రను వహించడంలో ఆంధ్రప్రదేశ్ సంతోషంగా వుండాలి.

"పరిపాలనా సంబంధమైన చిక్కులన్నీ తమ విద్యుక్త ధర్మాన్ని పూర్తిగా నిర్వహించడంలో జిల్లా పరిషత్తులు విఫలమయ్యాయి. వారు రాష్ట్ర మంత్రివర్గ అజమాయిషీ కింద వున్నారు.

"పరిపాలన వ్యవస్థలో కూడా అగాధం ఉంది. దానిని పూర్తి చేయవలసి వుంది.

"వివిధ అంశాలలో అభివృద్ధి సాధించేందుకు వ్యక్తిగత ప్రతిపాదనకు అవకాశం యివ్వడంలేదు. భారతదేశంలో ప్రజాస్వామ్యం మనవలెనంటే పంచాయితీరాజ సంస్థలను పూర్తి అధికారాలు యివ్వాలి. ప్రజలను, వనరులను సమీకరించాలనే అభిప్రాయాన్ని బలపరుస్తాడు.

"ఉద్యోగుల నియామకాలు, బదిలీలను నిర్దిష్టమైన ఆదేశాల క్రింద అధికారులకు విడిచిపెట్టాలి" అని శ్రీ డే వివరించారు.

అంతకు ముందు కేంద్ర మంత్రి ముఖ్యమంత్రి ప్రభృతులకు రాష్ట్ర పంచాయతీరాజ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మి సమస్యల స్వాగతం చెబుతూ పంచాయతీరాజ్ పద్ధతిని ప్రవేశపెట్టడంలో ప్రాథమిక దశ దాటినప్పటికీ ఇంకా కొన్ని లక్ష్యాంకులు పూర్తవుతున్నాయి. అధికారులు, అధికారుల మధ్య పూర్తి సహకారం పుష్టిగుణమైన ప్రభుత్వం ఈ అడ్డంకులను అధిగమించగలదని డాక్టర్ లక్ష్మి మనవిచేశారు. దేశంలో ఈ వ్యవస్థ కొనసాగుతుందని ఇతరులు వర్గాలవారు నమ్మించడంలేదు డాక్టర్ లక్ష్మి సమస్యల్ పార్వం వివరించారు.

పంచాయితీరాజ్ పరిపాలనలో నిబద్ధతకి లక్షణ యుక్తమైనదని అలాగే నిర్ణయ బడిపోయినట్లు అయినప్పటికీ అధికారులు, ప్రజల సహకారం పొందేందుకు కృషి చేయవలసిందని పంచాయితీ రాజ సంస్థ అధికారులు డాక్టర్ లక్ష్మి సమస్యల్ విన్నవించారు.

సిమోగా, లక్షణ కర్ణాటక, జులై 18— సిమోగాలోను, దక్షిణ కర్ణాటకలోని ఉత్తర భాగంలో కురిసిన భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టాలలో సుమారుమంది మరణించారు. పెక్కుమంది అదృశ్యమైపోయారు. సుమారు 40 గ్రామాలకు ఇంత పెద్ద వరదలు వస్తాయని సంభవించలేదు.

గోవా భవిష్యత్‌పై ఎన్నికలకు గోమంతక్ పార్టీ ఏకగ్రీవాంగీకారం

పాంబిన్, జులై 18 : కేంద్రపాలిత ప్రాంతమైన గోవా భవిష్యత్తును నిర్ణయించడానికి ఎన్నికలు జరపడమే మంచిదని గోవా అధికారపక్షమైన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా భావిస్తున్నారు.

నేటి సమావేశానికి 500 మంది కార్యకర్తలదాకా హాజరయ్యారు.

శ్రీ బందోడ్కర్ ఢిల్లీలో ప్రధానమంత్రితో తాము జరిపిన చర్చల గురించి యీ సమావేశానికి నివేదించారు. శ్రీ బందోడ్కర్ వైఖరికి యీ రాష్ట్రపర్తుల సమావేశం పూర్తి మద్దతు నిచ్చింది.

సమావేశానంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. ప్రభు యీ విషయం తీర్మానం రూపంలో ఆమోదించబడిందని ప్రకటించారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదనను పార్టీ పూర్తిగా ఏకగ్రీవంగా ఆమోదాన్ని తెలుపుతున్నది. ఎన్నికలను తిరిగి జరిపి, గోవా భవిష్యత్తును నిర్ణయించే కార్యక్రమంలో పార్టీ శ్రీ బందోడ్కర్‌కు పూర్తి మద్దతును యిస్తుంది.

పార్టీ కార్యవర్గం యిచ్చిన వివరాలను తయారు చేయడం త్వరలోనే పూర్తిచేస్తారు.

గోవా సమాచారశాఖామంత్రి శ్రీ వి. ఎస్. కర్మాలి, ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఏ శక్తిగాని ఎవ్వరుగాని, ఎన్నికలలో ఫలానా విషయమే ప్రచారానికి పుండాలి, అని నిబంధించలేరు. ఎన్ని విషయాలమీదనైనా ప్రచారం చేసుకోవచ్చును. మా నిశ్చయం మా వైఖరి మాత్రం స్పష్టంగా "మహారాష్ట్రలో గోవాను కలిపివేయడమే" అని చెప్పారు.

నేటి సమావేశంలో, గోవా మంత్రివర్గం రాజీనామా చేయడం విషయంకాని, అసెంబ్లీ రద్దు విషయంకాని చర్చించారా అన్న ప్రశ్నకు 'లేదు' అని జవాబిచ్చారాయన.

ముఖ్యమంత్రి శ్రీ బందోడ్కర్ అధ్యక్షుల సమావేశంలో యీ సమావేశంలో శ్రీ పి. పి. శిరోడ్కర్, శ్రీ వి. ఎస్. లాదాగ్లు (యిరువురూ ఉపాధ్యక్షులు), ఎం. పి. అలియస్ శ్రీ మజుందార్ తిలపు, మజుగనాట ప్రసంగించారు. శ్రీ ప్రభు ప్రసంగించారు.

అధికారుల్లేని మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి, యితరులు పి. ఎస్. పి. నుంచి మద్దతులభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

విబంధ రాజ్యాల ఆధినాయక సమావేశానికి టిటో ప్రయత్నం

ప్రధాని శాస్త్రితో చర్చించే సూచన

న్యూఢిల్లీ, జూలై 18 : యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, నేటి ప్రపంచ క్లిష్ట పరిస్థితులలో విబంధరాజ్యాల పాత్రను నిటిష్టం చేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి భారత ప్రధాని శ్రీ శాస్త్రితో చర్చలు జరుపుతారని దౌత్య పరిశీలకులు అంటున్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జూలై 28వ తేదీనుంచి నాలుగు రోజులు యుగోస్లావియాలో పర్యటించనున్నారు.

విబంధ రాజ్యాధినేతల సమావేశాన్ని మరొక సారి ఏర్పాటు చేసేందుకు శ్రీ టిటో ఆదుర్దాపడుతున్నారని, ఈ పరిశీలకులు చెబుతున్నారు. విబంధరాజ్యాలు ప్రధానమైన పాత్రను నిర్వహించగలవని, ఆఫ్రికా, ఆసియా రాజ్యాల మధ్య పుష్కలంత పరస్పర అవిశ్వాసం అనుమానాలు ఈ దేశాలమధ్య లేవని ఆయన అభిప్రాయపడుతూండడమే ఇందుకు కారణమని వారు చెబుతున్నారు.

అయితే ఆల్జీరియా అధినాయక సభకు తాము విమాత్రం పోటీపడం లేదన్న అభిప్రాయాన్ని కలుగజేయడంపట్ల యుగోస్లావ్ అధికారులు శ్రద్ధ వహిస్తున్నారు. ఆఫ్రో—ఆసియన్ రాజ్యాల సమావేశానికి విబంధ రాజ్యాల సమావేశం ప్రత్యామ్నాయమన్న భావం కలుగకుండా చేయాలని వారు ఆతృత చెందుతున్నారు. కయిరోనుంచి ఇందుకు విరుద్ధమైన వార్తలు వస్తున్నప్పటికీ పై విషయంమాత్రం వాస్తవం.

నాసర్, సుకర్నో, చౌ ఎన్ లై, ఆయూబ్ ఖాన్ సమావేశం ముగిసిన వెంటనే యుగోస్లావ్ విదేశాంగమంత్రి కయిరోలో వెళ్ళారు. కయిరోలో జరిగిన చిట్టచివరి అధినాయక సభ సమావేశం ఢిల్లీలో లండలేదుగాని ఆఫ్రో ఆసియన్ రాజ్యాలలో తన ప్రభావం కొనసాగించడానికి చైనా ప్రధాని చేసిన ఆతురత ప్రయత్నం ఆదేశాని పరిశీలకులు అంటున్నారు.

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటోలు ఆఫ్రో—ఆసియన్ రాజ్యాల ఆఫ్రికన్ సమావేశానికి గల అవకాశాలను గురించి, సమావేశానికి గల అవకాశాలను గురించి చర్చిస్తారు.

విబంధ రాజ్యాల అధినాయక సమావేశానికి నెహ్రూ, నాసర్, టిటో లాంటి వారు ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలను ఆహ్వానించడానికి, ఉద్వారా విబంధ విధానాన్ని విస్తృతం చేసేందుకు శ్రీ టిటో సంకల్పించారని తెలుస్తున్నది.

—:o:—

చెన్నారెడ్డికి స్వస్థత

హైదరాబాద్, జులై 18—రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇటీవల ఉస్మానియా ఆసుపత్రిలో పిత్తాశయం శస్త్రచికిత్స జరిగింది. ఆయన ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు.

(మిగిలా 5 వ పేజీలో)

కార్పొరేషన్ సభలో రభస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 : కార్మికులు సిరిపురం శ్రీయోదాయకనిధికి 8,600 రూపాయలు విరాళంగా యివ్వాలనే తీర్మానంపై యీ సాయంత్రం హైదరాబాదు నగర పాలక సంస్థలో సభన జరిగింది.

ఈ తీర్మానంపై వోటింగు తీసుకొనే సమయంలో అనేకులు కేకలు చేయటం, సభ నుంచి వెళ్ళిపోవటం జరగటంతో సమావేశం గందరగోళానికి దారితీసింది.

ఈ తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ ప్రతిపాదించగా శ్రీయుతులు నరసింహాచార్యులు, టి. గోవిందసింగ్ తదితరులు బలపరిచారు.

ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తరువాత మేయరు శ్రీ శ్యామరావు అధ్యక్షస్థానంనుంచి వెళ్ళి పోయారు. డిప్యూటీ మేయరు శ్రీ వెంకయ్య అధ్యక్షస్థానాన్ని అలంకరించారు.

నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులందరికీ యీ సిరిపుర శ్రీయోదాయకనిధి వలన లాభం చేకూరుతుందని శ్రీ నరేశం చెప్పలు అన్నారు. ఈ విధికి పిలుపునిచ్చిన సంబంధం లేదని శ్రీ గోవిందసింగ్ అన్నారు.

కార్మికుల సంఘం అధ్యక్షుడే యీ నిధి నిర్వహణకర్త సంఘానికి అధ్యక్షుడుగా వుండాలని శ్రీ కె. ఎల్. అప్పయ్య కోరారు.

ఈ నిధిలో అన్నిసంఘాలు చెందిన కార్మికులు లాభం పొందేట్లు దీని నిబంధనలు సవరించాలని శ్రీ సాంబమూర్తి అన్నారు. ఈ వాదనే శ్రీ నజీరుద్దీన్‌కూడ బలపరిచారు. శ్రీయుతులు గోస్వామి, పద్మనాభన్‌లుకూడ శ్రీ సాంబమూర్తి వాదాన్ని బలపరిచారు.

చివరకు తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ లక్ష్మీనారాయణ సమాధానం చెబుతూ, యీ తీర్మానాన్ని రెండుసార్లు స్థానిక సంఘం చర్చించింది అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ గోస్వామి ఒక అభ్యంతరం చేయబోగా, నిధి చెందిన నిబంధనావళిని కార్మికులకు యివ్వవలసిందని అన్నారు.

ఈ సమయం నిలుపుదేసి శ్రీ సాంబమూర్తి ప్రతిపాదించిన సవరణపై వోటింగు తీసుకోవాలని ప్రతిపాదించగా సభ్యులందరూ గోల చేసినప్పటికీ సభ్యులు ఆమోదించారు.

విదేశాలలో రాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, జులై 18 : ఈ సంవత్సరం ఆగస్టులో కాలంలో రష్యా పర్యటి యుగోస్లావియా, చెకోస్లావేకియా, రుమేనియా, పోలాండ్ దేశాలలో రెండు వారాలపాటు పర్యటించనున్నారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి సెప్టెంబరు 30 న విమానంలో బెల్గ్రేడ్‌కు వెళ్తారని తెలుస్తోంది.

ఆయన అక్కడ మూడురోజులున్న తర్వాత ఇతర దేశాలలో పర్యటించేందుకు వెళ్తారు. ఈ దేశాలు సంపిన ఆహ్వానాలనుగురించి ఆయన ఈ పర్యటన జరుపుతున్నారు.

ఉగాండా ప్రధాని

న్యూఢిల్లీ, జులై 18 : ఉగాండా ప్రధాని మంత్రి డాక్టర్ మిల్టన్‌ఒబోటే, ఆగస్టు రెండు నుంచి పదిదాకు భారతలో పర్యటించగలరని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న సాయంకాలము ప్రకటించింది.

కేంద్ర మంత్రులకు నల్లజెండాల ప్రదర్శనం

ప్రదేశ్ జనసంఘ కార్యకర్తల ప్రకటన

విజయవాడ, జూలై 18: కేంద్రులు రాష్ట్రాలను పర్యటిస్తుండు జెండాల ప్రదర్శనం జరుగుతుందని ప్రదేశ్ జనసంఘ కార్యకర్త శ్రీ ఎ. లక్ష్మీనారాయణ యిక్కడ ముఖర్జీపాలలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రకటించారు. కచ్ పట్టుదాన్ని రద్దుచేయాలనిడిగిన వివిధ పార్టీమెంటు సభ్యులమీద పత్రికి తెస్తామని కూడ ఆయన ప్రకటించారు. దేశ విస్తీర్ణాన్ని లగ్గించే ప్రకటనలు ప్రధాన మంత్రిగాని మంత్రివర్గం కాని చేయటానికి అధికారం లేదని, పార్లమెంటు ఆమోదించే పట్టుదాన్ని ఆమోదించటానికి పక్కు లేదని ఆయన వివరించారు. మన రాజ్యాంగ చట్టంలో అటువంటి అవకాశమే లేదన్నారు. తెలంగాణా ప్రాంతజనసంఘ కార్యకర్త శ్రీ వి. రామారావు పట్టణజిల్లా జనసంఘ కార్యకర్త శ్రీ కృష్ణ మోహనరావుకూడ యీ సభలో ప్రసంగించారు. శ్రీ వై. సి. రంగారెడ్డి (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. భరతశాస్త్రి సరిపడు వాక్యాలు పలికారు.

ప్రధానితో గజేంద్రగాడ్కర్

న్యూఢిల్లీ, జూలై 18 : ప్రధాని శ్రీ శాస్త్రిని భారత ప్రధాన వ్యాయమూర్తి శ్రీ పి.వి. గజేంద్రగాడ్కర్ నిన్న కలుసుకుని తన అమెరికా, రష్యా పర్యటనలు సమీక్షించినట్లు తెలుస్తోంది.

చైనాలో రాజకీయ వడపోతలు ప్రారంభం

జెన్నెవ్, జులై 18 : చైనా కమ్యూనిస్టుపార్టీ, ప్రమత్వ యంత్రాంగాలలోని ఉన్నత స్థాయిలో విస్తృతంగా వడపోతలు జరగడం తథ్యమని తూర్పు జెర్మెన్‌లోని దౌత్యవర్గాలకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సోవియట్పట్ల, "సిద్ధాంత విద్రోహం" పట్ల సానుభూతి చిహ్నంగా ఎనమిదిమంది వ్యక్తులు అధికార పదవులలోనుంచి తొలగించడమే యీ వడపోతలు ఉద్దేశ్యమని తెలుస్తున్నది. "సిద్ధాంత విద్రోహం" అన్నది తీవ్ర నేరంగా చైనీస్ నాయకులు మూర్తీకరించారు.

అన్ని విధానాలను వ్యతిరేకించిన (టాట్‌సీ) అయిన అనుయాయులపై పూర్వం అన్యనియంత్రి స్టాలిన్ విధానమునుపటి తుడిచిపెట్టడం తీరులోనే ఈ వడపోత జరగనున్నట్లు ఆ వర్గాలద్వారా తెలుస్తున్నది. క్రమశిక్షణను పరిరక్షించడానికి, అన్ని స్థాయిలలో విధేయులను పెంపొందించడానికి తీవ్ర ప్రచారోద్యమం ఇప్పటికే ప్రారంభమైనది.

కేంద్ర, ప్రాంతీయ, స్థానిక స్థాయిలలో క్రమశిక్షణను అమలుజరిపే సంఘాలు ఏర్పాటైనవి. క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు పార్టీ సభ్యులు, ప్రభుత్వాధికారులు అన్నవి ఈ సంఘాలు విచారణ జరుపుతాయి.

చైనాలో 11 సంవత్సరాల క్రితం ఒక వర్గాలు ఇలాంటి వడపోత జరిగినట్టు కథనాలు—షి అనే ప్రముఖ నాయకుడిపై మావోనుంచి అధికారం లాగుకోవడానికి యత్నించినట్లు ఆరోపించారు. కథో చన సేనాని ఒప్పుకోవడానికి నిరాకరించి ఆత్మహత్య చేసుకున్నాడు. జావోను తరిశారు. చైనా—రష్యా వివాదం ప్రారంభం కావడంలో రక్షణమంత్రి పదవి నుంచి మార్షల్ పెంగ్‌టేహ్—హువాను తొలగించారు. అలాగే పార్టీ అగ్రనాయకులలో ఒకరైన యాంగ్‌సియాన్‌చెన్‌పై క్రుశ్చేవ్‌లో అలాంటి పనిట్లు ఆరోపించి కాలిపించారు.

ఈ వడపోత కార్యక్రమం నిర్వహణకు పెకింగ్‌లో కేంద్ర క్రమశిక్షణ సంస్థ ఏర్పాటైనది.

శ్రీకోగంటివారి హైస్కూలు, కూచిపూడి, తేనాలి తాలూకా.

ఈ క్రింది ఉద్యోగములకు అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రైన్డ్ వారు కూడ దరఖాస్తులను పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు 23—7—65 తేదీ లోపుగా పంపుచూది 25—7—65 తేదీన ఇంటరువ్యూకు రావలయును. దరఖాస్తు కాపీని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిగారికి పంపవలయును.

(1) పూర్తి అర్హతలుగల హెడ్మాస్టరు
(2) లెక్కలు బి. ఇడి.

(సం) తుమ్మల శ్రీరాములు,
సెక్రటరి.

కనబడుటలేదు



చెల్లి నీవు ఇంటనుండి వెళ్లినప్పటినుండి నీకుమార్డు లెంగపెట్టుకొని భోజనము చేయక రోజారోజుకు సీరనించుచున్నాడు. అమ్మా! నీ భర్త, నేను, అందరము చాలా ఆందోళన చెందుచున్నాము. వెంటనే రావలెను. నా చెల్లెలు కాసి అమ్మారు. సుమారు 30 సం.ములు. చామనచాయ, బొద్దుగా ఉండును. జాడ తెలిసినవారికి తగు పారితోషిక మివ్వబడును. మెరుగు నీర్రాజు
సుబ్బుమ్మపేట, ఉప్పాడ (P. O.)

మహారాజా అలకనారాయణ్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్. విజయనగరం.

వేలంనోటీసు

తూర్పు గోదావరి జిల్లాలో, కోటిపల్లి, పీర పల్లిపాలెం, చింతపలంక గ్రామములలోయున్న మహారాజా అలక నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు, విజయనగరం వారి ఈ దిగువ షెడ్యూలులో వివరింపబడిన వేలంపాట లంకల నానాక్సు పెంపిలీజులు ఒక సంవత్సరము మొదలుకొని ఆరు సంవత్సరములు వరకు వనలీ 1375 నుండి, 1965 వ సంవత్సరము జూలై నెల 25 వ తేదీ నిన్న, ఆ తదుపరి తేదీలమన్నువు ఉదయం 11 గంటలకు కోటిపల్లిలో పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షను బంగళాలో బహిరంగంగా వేలంవేయబడును.

షెడ్యూలు: కోటిపల్లి లంకలు

1. పెరుగు లంక 2. పులుగుల్లంక 3. వేలపు లంక 4. పడమటి లంక 5. పెద్ద లంక, 6.తగాయిదాలంక 7.ముత్యాలమ్మలంక.

2. పీరపల్లిపాలెం గ్రూపు లంకలు

8. పి. పాయంటులంక 9.ఉత్తరపుబడువ లంక 10. పడమటిలంక 11. గెడ్డలంక 12. బుల్లిబడువలంక 13. చింతపలంకబడువలంక.

వేలం షరతులున్ను, వేలంకుయున్న ప్రతుల యొక్క వివరములున్ను, కోటిపల్లి లంకల రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఆఫీసులోనున్ను, మహారాజాఅలక నారాయణసొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు, విజయనగరం వారి ఆఫీసులోనున్ను తెలిసికొనవచ్చును.

(సం) డా॥స్వామిజ్ఞానానంద
పోర్టు, విజయనగరం. ఆనరరీ సెక్రటరీ.

ఎస్.వి. సెంట్రల్ స్కూల్, తిరుపతి

నోటీసు

సెంట్రల్ స్కూలు, తిరుపతి 28జూన్, 1965 తేదినుండి ప్రారంభించబడింది. క్లాసులు మొదలుపెట్టబడినవి. VI, VII, VIII మరియు IXవ తరగతులకు ఇంకను కొన్ని సీట్లు కలవు. ఈ తరగతులలో చేర గోరువారు వారియొక్క పేరులను రిజిస్టరు చేసుకొనవలెను. మరియు 24 జులై, 1965 తేదీన ఉ. 10 గంటలకు ఇంగ్లీషు, లెక్కలు మరియు హిందీ పెన్సిలుకు హాజరుకావలెను. అన్ని తరగతులకు ఇంగ్లీషు మీడియంలో బోధించబడును.

14—7—65. } ప్రిన్సిపాల్

ఆగ్నేయ రైల్వే-టెండర్లు

వలాసా, వాల్తేరు సెక్షన్‌మీదగల ఈ క్రింది స్టేషన్ డిపాలలో 2"x¾" గట్టిరాయి/నల్లట్రాప్/గ్రనైట్‌రాతి కంకర సప్లయిచేసి, పేర్చి, డెలివరీచేయుటకు వేరువేరుగా సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) పూండి, (2) కోటబొమ్మాళి (3) హరిశ్చంద్రపురం (4) తిలారు (5) పాండూరు (6) సిగడం (7) గరివిడి (8) విజయనగరం (9) ఆలమంద (10) కంటకపల్లి.

పై ఒక్కొక్క స్టేషనువద్ద 200000 ఘ. అ. పరిమాణం సప్లయి చేయవలెను.

ఒక్కొక్క అయిటములకు ఎర్నెస్టు మనీ రు. 2,000/—

టెండర్లు 10—8—65వ తేదీ మ. 3 గంటలవరకు అందుకొనబడి, బహిరంగముగా తెరువబడును.

టెండరు ఫారమ్‌లు (ఇతరులకు మార్చకూడనివి) పూర్తి వివరములతో ఈ క్రింది సంతకముదారునుండి పెట్టు ఒకటికి రు. 5 రొకం చెల్లించి (ఈసొమ్ము తిరుగు జమరాదు) పొందవచ్చును. టెండరుఫారములు తెరువబడు దినమున వదరు ఫారములు అమ్మబడవు.

డివిజనల్ సూపరింటెండెంటు,
(ఇంజనీరింగు), వాల్తేరు.

చంద్రగిరి పంచాయతీ సమితి

టెండరు నోటీసు

ఈ క్రింద కనిన ముడి పరకులను చంద్రగిరి పంచాయతీ సమితికి వరఫరా చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు 5—8—65 తేదీ 3—00 గంటల వరకు చంద్రగిరి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే తీసికొనబడి అదే రోజు సాయంకాలం 4—00 గంటలకు తెరువబడును. పదరు టెండర్లను ఏ కారణము తెలుపకనే అంగీకరించుటకును, త్రోసిపుచ్చుకొనుటకును బ్లాకు మండలాధికారికి అధికారము గలదు.

1. రూరల్ కమ్యూనిటీ వర్క్సుపెపు చంద్రగిరి.

అన్ని రకముల పైజులు గల 500 ఘనపు డటుగులు లేకు కలవ మతింపు మమూరు రు. 7000/—లు విలువల ఫర్నీచరుతయారు చేయుటకు.

2. కావలసిన ముడిపరుకుల పైజులు పూర్తి వివరముల జాబితాను ఈ కార్యాలయము నుండి పొందవచ్చును.

3. టెండరు ఫారములు వగైరా పోస్టు ద్వారా కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రు. 2— (రెండు రూపాయలు మాత్రం) పోస్టుఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

4. ఆమోదింపబడిన టెండరుదారు రు. 200/—(రెండు వందలు) సెక్యూరిటీ డిపాజిట్టును చెల్లించుటకు పిద్దముగా నుండ వలెను.

(సం) యల్ రాజరత్నంరెడ్డి,
మండల వికాసాధికారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కావలెను

క్రింద కనవరచిన తాత్కాలిక ఉద్యోగములకు, డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టెక్స్ట్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్ హైదరాబాద్—22 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రతి ఉద్యోగమునకు ఎదురుగా జీతం స్కేలు ఇవ్వబడినది. ఈ ఉద్యోగములు ప్రస్తుతం తాత్కాలికమైనవికాని అవిచ్ఛిన్నంగా పొడిగించేలవకాశం గలదు.

1. మోనోటైప్ కీబోర్డు ఆపరేటర్లు (2) జీతం 125–5–160—½—220

2 మోనో కాస్టర్లు (2) జీతం 80—2 90—3—120.

3. సూపర్ కాస్టరకు కాస్టర్లు (1) జీతం 100—135.

4. పోర్టమన్ (లెటర్ ప్రెస్) (1) జీతం 180—½—210—10—300—15 375.

5. జూనియర్ మెకానిక్ (1) జీతం 70—2—100.

6. మెషిన్ మ్యాస్త్రీ (1) జీతం 100 4—120—5—150.

అర్హతలు నిర్ణీత దరఖాస్తు ఫారములు వగైరాల వివరములు పై ఆఫీసుకు వ్రాసి పొందవచ్చును. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 31—7—1965.

(సం) ఎన్. నారాయణరావు,
డైరెక్టర్, ఆం.ప్ర. టెక్స్టు బుక్ ప్రెస్.

రామసాగరం గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, రాపూరుతాలూకా, రామసాగరం గ్రామపంచాయితీ ఆఫీసులో ఈ దిగువ పనికి సీల్డు టెండర్లు 22—7—65 తేది సా. 4 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సా. 4.30 గం. లకు తెరువబడును. టెండరు డిపాజిట్టు చెల్లించి రసీదు టెండరుకు జతపరచవలెను.

పని వివరము : మంచినీటిబావి త్రవ్వించుట
ఎస్టిమేటు మొత్తం : రూ. 4900
డిపాజిట్టు : రూ. 245

రామసాగరం 12–7–65తి. } B పద్మానాయుడు, సర్పంచ్.

జి వి. హైస్కూలు కమిటీ

కావలెను

1. ఒక సైన్సు బి.ఇడి అసిస్టెంటు (లెక్కలుపబ్లిడియరీగా ఉండటం కోరదగినది)

2. ఒక సెకండరీగ్రేడు (సెకండరీ స్కూళ్లలో అనుభవముగల ఉపాధ్యాయులకు ప్రాధాన్యత చూపబడును).

3. ఒక లోయర్ ఎడ్యుకేషన్ టీచరు. జీతము మరియు డి.ఎ. గవర్నమెంటు రేట్లు ప్రకారము ఇవ్వబడును.

సెక్రెటరీ జి.వి. హైస్కూలు కమిటీ తిమ్మసముద్రము (పి. ఒ.)(వయా) పేటూరు గుంటూరుజిల్లావారికి 26—7—65 తేదీకి ముందుగా దరఖాస్తుచేస్తూ, ఒక కాపీని డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, గుంటూరు వారికికూడా పంపవలెను.

(సం) ముద్దాన వెంకటేశ్వర్లు, సెక్రెటరీ.
తిమ్మసముద్రము. తేది 15—7—65.

మార్కాపూరు మునిసిపాలిటి

టెండరు నోటీసు

1965—66 సంవత్సరమునకు మార్కాపూరు మునిసిపాలిటికి అవసరమైన స్టేషనరి సామానులు మరియు జెస్టెటనర్ డూప్లికేటింగ్ మెషిన్‌కు అవసరమైన స్టేషనరీ, పబ్లిక్ హెల్తుకు సంబంధించిన పరికరములు సప్లయి చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు తేది 28—7—65 సాయంత్రం 4 గంటలమువరకు ఈ క్రింది సంతకుదారునిచే అందుకొనబడి అదేరోజు ఆ సమయమునకు హాజరైనటెండర్ల సమక్షమున సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

వివిధ అయిటములకు స్పెసిఫికేషనులు మరియు టెండరు షరతులు మునిసిపల్ ఆఫీసు నుండి పని వేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఈ ఒక్కొక్క దానికి రు. 2/— చెల్లించి పొందవలెను.

మునిసిపల్ ఆఫీసు 14—7—1965 | (సం)పి. బాలకృష్ణారావు స్పెషల్ ఆఫీసరు.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

No. SER/MYD/34/65/Dt. 13-7-65

ఈ క్రింద తెలిపిన పనులకు విడివిడిగా నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు 31—7—65 తేదీన సా. 3 గంటలవరకు దాఖలుచేయ కోరబడుచున్నవి.

(i) డిసిల్ లోకోషెడ్‌నందు భారి రిపేర్లు మరియు మెషిన్‌స్టాప్‌బేస్ వగైరాలోని హెవీ డ్యూటీ ఫ్లోరింగు పనులు చేయుట.

(ii) వాల్తేరువద్ద డీసిల్ లోకోషెడ్ చుట్టు ప్రహరిగోడ మరియు వాటర్ బవుండ్ మకాడంరోడ్ కట్టుట. ఎర్నెస్టుమని డిపాజిట్టు మొదటి పనికి రు. 3890. రెండవ పనికి రు. 4050/—

ఈ క్రింది సంతకముదారు ఆఫీసునుండి 30–7–1965 తేదీ సా. 5—30 గంటల వరకు పని దినములలో ఒక్కొక్క పెట్టుకు రు. 5/—(అయిదు రూపాయలు మాత్రము) చీఫ్ కాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డెన్‌రీచ్, కలకత్తా — 43 వారికిగాని లేక ఈ రైల్వేమీది యే స్టేషన్ మాస్టరునకు గాని స్వయముగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి పొందిన రసీదును దాఖలుపరుస్తూ టెండరు ఫారములు మరియుపూర్తి వివరములగల డాకుమెంటు సప్లయికి దరఖాస్తుచేసి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగు జమరాదు.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
ఆగ్నేయ రైల్వే, వాల్తేరు.

పశ్చిమ గోదావరిలో :

ఎరువుల సరఫరాలో ఉదాసీన వైఖరి

ఏలూరు, జులై 17—పశ్చిమ గోదావరి జిల్లాలో కాలువలు తెరచి, యిప్పటికి సుమారు 5 వారములయ్యైగా కావస్తోంది. గోదావరిలో నీరుండుటవలన, వర్షములు లేకపోయినను, సార్వాసంట వరినాట్లు సాగుచునేయున్నవి. యిప్పటికి దాదాపు 50 శాతం సాగు అయిందని తెలుస్తోంది. కాని ఈ సంవత్సరం ఇంత వరకు సాంద్ర వ్యవసాయ పథకం ద్వారా పొలములకు ఎరువులు సరఫరా చేయబడలేదు. నారు మళ్లకు మాత్రము సరఫరా చేయబడినవి.

ఎరువులు దమ్ములో వేసిన ఎడల అధికముగా ఉపయోగముండునని విషయం అందరికీ తెలిసినదే. కాని, పథకం వారు మాత్రం ఎరువులు సరఫరా చేయడం లేదు. దీనికితోడు, యిదివరలో బజారులో విరివిగా దొరుకుచుండిన అమోనియం ఫాస్పేటు కూడా ఈ తరుణంలో లభించడం లేదు. దిగుమతుల నిషేధము, వ్యాగన్ల కొరత ఇందుకు కారణమని తెలుస్తోంది.

కావలెను

మంచి జీతములతో టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను పనిచేయుటకుశిక్షణ ఇవ్వబడును. ఉద్యోగములకు టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వే శాఖలలో చక్కని అవకాశములున్నవి. పూర్తి వివరములకు విద్యార్హతలు తెలుపుచూ 25 పైసలు పంపండి.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలిటెక్నాలజీ (Regd. by Govt.) ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

కావలెను

నెలకు 120 రు. నుండి 160రు వరకు జీతముగల అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, P. U. C. S S L. C. H. S. C. Passed or failed వన విద్యార్థులనుండి శిక్షణపొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి అప్లికేషన్ ఫారమునకు 1—50 ఎం. ఒ. చేయవలయును. శిక్షణ కాలము 60 పనిచేయు రోజులు. Manager, Telegraph Training Centre, Bellary. (Recognised by the Delhi Commercial University)

దక్షిణ రైల్వే - వేలం నోటీసు

మద్రాసు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సువారి ఉత్తర్వుల ప్రకారం 26—7—65 తేదీన ఉ. 9—30 గం.కు జనరల్ స్టోర్స్ డిపో, పెరంబూర్, మద్రాసువద్ద పనికిమాలిన 200/210 లిట్టర్ల ఉక్కు బారల్స్, 20/25 లిట్టర్ల ఉక్కుడ్రమ్ములు, ఫెర్రోస్ క్రాప్, ఎం.ఎస్.క్రాప్, గుడ్డముక్కలు, టైప్‌రైటర్లు, యాంగిల్స్, స్పిన్‌గర్డర్లు, టెండర్‌బాయిలర్, ఇంజిన్ అండర్ ఫ్రేములు మొదలగునవి, 4—8—65తేదీ ఉ. 9—30 గం.కు జనరల్ స్టోర్స్ డిపో, హుబ్బివద్ద పనికిమాలిన వాగన్లు, కోచీలు, కరిగించిన తుపలు, వేస్ట్‌పేపర్, బాళీబారల్స్, డ్రమ్ములు, మొదలగునవి, 6—8—65 ఉ. 10 గం.కు తుంగభద్రడామ్ స్టెడింగ్‌వద్ద మరియు తేదీ 7—8—65 తేదీ ఉ. 10—00 గం.కుహెడ్ క్వార్టర్స్ ఎగ్జామినర్స్ ఆఫీసు, గుంతకల్లు నకు పమీపమున పనికిమాలిన వాగన్లు వగైరా విక్రయింపబడును. పై వేలములు ఇండియా ప్రెసిడెంటుకుగాను, వారి అనుమతిపై జరుపబడుచున్నవి. కేటలాగులను వేలములు జరుపు చంద్రమణి & కంపెనీ, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారినుండి పొందవచ్చును.

ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజ్ - జడ్చర్ల

ఈ క్రింది గ్రూపులలో లభించగల కొన్ని సీట్లకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

P. U. C. : 1. ఎం. పి. పి., 2. బి. పి. సి., 3. హ్యుమానిటీస్,
(i) కామర్స్, మాథెమాటిక్స్,
(ii) కామర్స్, ఎకనామిక్స్.

B. Com. మొదటి సంవత్సరం : అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సిఅండ్ఆడిటింగ్.

B. Sc. మొదటి సంవత్సరం : చేర్చుకొనుటకు అనుమతి వేచియున్నది.

గడచిన సంవత్సరములలో పరీక్షాఫలితముల శాతము

సంవత్సరము	తరగతి	కృతార్థుల శాతము
1963—64		
పి. యు. సి. హ్యుమానిటీస్		50%
1964—65		
పి. యు. సి. హ్యుమానిటీస్		42%
పి. యు. సి. సైన్సు		60%
బి. కామ్. మొదటి సంవత్సరం		78%

గమనిక :—

1. కాలేజి హాస్టల్‌లో భోజన వసతి సౌకర్యములు లభించును.
2. నీరు, విద్యుచ్ఛక్తి ఛార్జీలతో కలుపుకొని భోజన వసతులకు నెలకు రు. 40/— వంతున చార్జిచేయబడును.
3. సాంఘికముగ, ఆర్థికముగను వెనకబడిన విద్యార్థులకు 'కాలేజీ బాక్ వర్క్డ్ హాస్టల్' నందు ఉచిత భోజన వసతులు లభించగలవు.

(సం) జి లక్ష్మణస్వామి,
ప్రిన్సిపాల్.

AA

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జూలై 20

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ : 6. 30 సుప్రభాతం 6. 45 భక్తి రంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 సంకీర్తనం 7. 30 వి. జయమణి 7. 45 పరోద్ 8. 15 విజయవాడ వలె

మ : 11. 45 ఉన్నత పాఠశాలలకు 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 వనితావాణి 1. 30 వాద్యగోష్ఠి 2. 00 సుగం సంగీత్ 2. 20 రహిముద్దీన్ డాగర్

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 బి వలె 7. 45 రేడియో వార్తావాహిని 8. 00 మీరుకోరిన పాటలు 9. 30 వీణ 10. 00 ఎస్. ఎస్. గోల్వాల్కర్ 10. 35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడప : 265.5 మీ
విశాఖపట్నం : 322.6 మీ

సా : 6. 00 నుండి రా : 9. 30 వరకు

ఉ : 6. 30 ఎ వలె 8. 00 ఎ వలె
మ : 11. 45 ఎ వలె 12. 30 ఎ వలె 2. 10 గాత్ర కదంబం 2. 30 ఎ వలె

సా : 6. 00 ఎ వలె 6. 20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 జాపదగీతాలు 9. 15 విజయ వివంచి 9. 30 ఎ వలె 10. 00 వోలేటి వెంకటేశ్వర్లు 10. 35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6. 30 తుభోదయం 6. 45 భక్తిరంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 చతురంగం 7. 30 గంగూబాయ్ హంగల్ 8. 15 ప్రాంజలి 8. 30 వాసి కృష్ణమూర్తి వీణ.

మ : 11. 30 లలిత సంగీతం 11. 45 ఉన్నత పాఠశాలలకు 12. 05 వేణువు 12. 15 వార్తలు—వ్యాఖ్యలు 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 వనితావాణి 1. 30 గానసుధ

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 ఫిల్మ్ సంగీతం 7. 45 రేడియో వార్తావాహిని 8. 00 ఉభయ కుశలోపరి 8. 15 లలిత సంగీతం 9. 30 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ

ఉ : 6. 45 మంగళగానం 6. 55 అరుణ్‌వాక్కు 7. 15 త. వా 8. 00 మధురగీతం

మ : 12. 30 ఉన్నత పాఠశాలలకు 1. 00 స్త్రీలకు 1. 30 గానమంజరి 1. 50 గీతమంజరి 2. 00 త. వా

సా : 5. 30 పట్టమడై కృష్ణన్ 6. 05 ప్రాంతీయ సెయిదిగల్ 6. 20 గ్రామస్థులకు 7. 15 త. వా 7. 30 లలిత గీతం 7. 45 బి వలె 9. 00 సంగీతమాల 9. 15 చిత్రగానం 9. 30 మున్నేట్రపాదై 9. 45 ప్రసంగం 10. 00 సంగీతామృతం 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

ఉ : 6. 45 ఎ వలె 7. 15 సంగీత మంజరి 7. 30 ఎ వలె

మ : 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 మీనా కృష్ణమూర్తి 1. 40 గీత మంజరి 2. 00 మధురగీతం

6. 05 ఎ వలె 6. 20 వాణిజ్య వార్తలు 6. 55 పట్టమడై కృష్ణన్ 7. 15 వీణ, వయొలిన్ 7. 30 పీరియల్ వాటిక 10.00 ఎ వలె 10. 35 ప్రసార సమాప్తి.

సభలు-సమావేశాలు

మంత్రి శ్రీ కె. ఎల్. రావు 19 వ తేదీ సాయంకాలం 4 గంటలకు విజయవాడ పురపాలక సంఘ కార్యాలయ హాలులో రచ్చ మొదలగు దేశాలలో అభివృద్ధికి జరుగుచున్న కృషిని గూర్చి ప్రసంగిస్తారు.

* * *

ఆల్ ఇండియా రేడియో విజయవాడ స్టేషన్ డైరెక్టరు శ్రీ ప్రతాప కృష్ణ విజయవాడ రోటరీ క్లబ్ సమావేశంలో 19 వ తేదీ సాయంకాలం 6—30 గంటలకు ప్రసంగిస్తారు. ఈ సమావేశం విజయవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగుతుంది.



పశ్చిమ జర్మనీ అల్టోనాలో జరుగబోయే పత్రికలు కూడా ప్రముఖంగా ప్రకటించాయి. పెరిగిపోతోంది.

93వ ఫుట్‌బాల్ ఆటల పోటీలో నాలుగు అందుచే ఈసారి ఇటు మధ్యవర్తులకు, అటు ఈసారి జరుగబోయే ఆటకు మరో జతల కవలపిల్లలు పాల్గొనబోతున్నారు. గత ఎదుటి టీమ్సు, వారి తాలూకు వారికి, ఎవ ఆకర్షణ—ఈ నాలుగు జతల కవలపిల్లలూ సంవత్సరం జరిగిన పోటీలో పరస్పరం కలిసి, టీమ్‌లో మిగతా ముగ్గురికోసం ఒకే చిత్రంగా స్థానాలు మార్చుకొని ఎదుటి రెవరయింది పోట్లుకోవటం ఒక పెద్ద సమస్యగా తయారయింది. టీమును చిత్రుచేశారు. ఈ తపాసాసు కాన్పులో జన్మించిన పరో ముగ్గురు బాలు తయారయింది. ఈ తపాసాసు చూడాలనే మహాహంతో ప్రేక్షకుల సంఖ్య అనన్యంగా రను ఎన్నుకున్నారుకూడా. (యు. పి. ఎస్.)

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్: చెక్‌పై స్పెయిన్ ఆధిక్యత

ప్రాగ్, జులై 18 : ఐరోపా మండలం డేవిస్‌కప్ టెన్నిస్ సెమీ ఫైనల్స్ పోటీలో స్పెయిన్, చెకోస్లోవాకియాపై 2—0 మ్యాచ్‌లలో ఆధిక్యతను సంపాదించుకొన్నది.

పురుషుల సింగిల్స్‌లో స్పానిష్ ఆటగాడు జువాన్ గిసర్ట్. చెక్ ఆటగాడు హెలాటెనిక్‌ను 6—3, 6—1, 6—4 గేములతోను, మాన్యుయల్ సంతానా, వాలాచోస్కీని 6—3, 6—4, 6—4 గేములతోను వోడించారు.

పారిస్‌లో ఫ్రాన్సు, దక్షిణాఫ్రికాల మధ్యజరిగిన సెమీ ఫైనల్స్ పోటీలో ఫ్రెంచి ఆటగాడు పియరీ డార్మన్, దక్షిణాఫ్రికా ఆటగాడు కెయిత్‌దీప్‌మ్‌పై 7—9, 6—2, 6—4 4—6, 6—4 గేములతో గెలుపొందారు.

క్రికెట్‌లో శిక్షణ : ముస్తాక్ అలీ సూచన

న్యూఢిల్లీ, జులై 18 : వెస్ట్ ఇండీస్ క్రికెటు జట్టు భారత యాత్ర రద్దయి నందువల్ల, 1972 సంవత్సరంవరకు గల వ్యవధిని వర్తమాన క్రికెట్ ఆటగాండ్రకు శిక్షణను ఇవ్వడానికి ఉపయోగించుకోవాలని మాజీ టెస్టు క్రికెట్ ఆటగాడు సయ్యద్ ముస్తాక్ అలీ నిన్న ఇక్కడ సూచించారు.

కోల్కతా XI జట్టు, అఖిలభారత, XI జట్టు, విశ్వవిద్యాలయం XI జట్టు, వెటరన్స్ XI జట్టుల మధ్య మ్యాచ్‌లను ఏర్పాటుచేయాలనికూడా ఆయన ప్రతిపాదించారు.

హుడ్‌గాం-పూర్ణామధ్య రైలు ప్రమాదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 : ఆదిలాబాద్—పూర్ణా మిక్సెడ్ రైలులోని రెండు వ్యాగన్లు, ఒక బ్రేక్ వాన్ నిన్న మధ్యాహ్నం హుడ్‌గాంరోడ్డు భోకర్‌స్టేషన్‌లమధ్య పట్టాలు తప్పాయి. ఈ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లోని ముద్‌ఖేడ్ ఆదిలాబాద్ మీటర్ గేజి బ్రాంచిలో ఉన్నాయి.

ఈ రైలు పట్టాలు తప్పడంవల్ల సరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు ఇక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రేక్‌మన్‌కు స్వల్పంగా గాయాలు తగిలాయి. అతనిని చికిత్సకోసం పూర్ణా ఆస్పత్రిలో చేర్చారు. రాకపోకల పునరుద్ధరణ కృషి జరుగుతున్నది.

రాజధాని వార్తలు

కాకినాడ అగ్ని బాధితులకు గవర్నర్ విరాళం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 : కాకినాడ అగ్నిబాధితుల సహాయార్థం, తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు నిజస్త్రీపై, ఆంధ్రప్రదేశ్ గవర్నరు రు. 2500 లు విరాళం మంజూరు చేశారు. కాకినాడలో బ్యాంకుపేట కార్మిక ప్రాంతంలో జూలై 8 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించింది.

అమలాపురం తాలూకాలో అదనపు పోలీస్ సిబ్బంది

హైదరాబాద్, జులై 18 : తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకాలో చిర్రయానం, మొట్లేటిమొగ, పందిపాలెం బలుసు తిప్ప, కొత్తపాలెం గ్రామాల్లో మరో ఏడాదిపాటు అదనపు పోలీస్ సిబ్బందిని ఉంచడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

* * *

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 19 వ తేదీన కరీంనగర్ మీదుగా రామగుండానికి వెళ్తారు.

బహుమతి పొందే తెలుగు చిత్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17 : రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ ఈ క్రింది మూడు చిత్రాలను ఎన్నుకున్నారని తెలుస్తున్నది.

(1) డాక్టర్ చక్రవర్తి, (ప్రథమ బహుమతి)(2) కీలుబొమ్మలు (ద్వితీయ బహుమతి) (3) గుడిగంటలు (తృతీయ బహుమతి)

ఈ సిఫార్సును ఇప్పుడు ముఖ్యమంత్రి ఆమోదించవలసి ఉన్నది.

రైల్వే భవనం 22 న పాటిల్‌చే శంకుస్థాపన

హైదరాబాద్, జులై 17—సికింద్రాబాదులోని రైల్వే రిక్రియేషన్ క్లబ్ హైదరాబాదులో నిర్మించనున్న దక్షిణ కేంద్ర రైల్వే కార్యాలయ భవనానికి రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ 22 వ తేదీన అంకు స్థాపన జరుపుతారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

కొత్త ఆనవాయితీల వల్ల తీవ్ర పరిణామాలు

గోవా సమస్యపై కేంద్ర నిర్ణయంపట్ల మైసూరు పి. సి. సి. కార్యవర్గం హెచ్చరిక

బెంగుళూరు, జులై 17 : గోవా సమస్యను పరిష్కరించేందుకు తీవ్ర పరిణామాలకు దారి తీయగల కొత్త ఆనవాయితీలను ప్రవేశ పెట్టడం తగదని నేటి రాత్రి ఇక్కడ జరిగిన మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యవర్గం, శాసనసభ కాంగ్రెసుపార్టీ, మైసూరు పార్లమెంటు సభ్యుల సమిష్టి సమావేశం హెచ్చరిక చేసింది.

ఒక ముఖ్యమైన రాజకీయ సమస్యను తీసుకుని, వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య ఉద్రేకపూరిత వాతావరణం, వైషమ్యం సృష్టించేందుకు ఇది సమయంకాదని కూడా సమావేశం విశదం చేసింది.

గోవా ప్రతిపత్తిని కొంతకాలంపాటు ఎలాంటి మార్పు లేకుండా యథాతథంగా కొనసాగించడం అవసరమని, భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించవలసివచ్చినప్పుడు, దీనితో సన్నిహిత సంబంధం కల వివిధ పార్టీల, ప్రభుత్వాల భావాలను, అభిప్రాయాలను కాంగ్రెసు అధిష్ఠానవర్గం, కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలని సమావేశం గట్టిగా భావించింది.

అందువల్ల ప్రస్తుతం తలపెట్టిన కార్యక్రమం ఎంతమాత్రం తగదని కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

"ఈ ఏడు మధ్యంతరం ఎన్నికలు నిర్వహించటం ద్వారా గోవా భవిష్యం సమస్యను పరిష్కరించాలన్న ప్రతిపాదన అనేక చిక్కులతో కూడుకుని ఉన్నద"ని సమావేశం తాను ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నది.

"దేశ ఆర్థిక పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నది. భారతదేశం సార్వభౌమాధికారానికి, భద్రతకు విదేశాలవల్ల ముప్పు ఎక్కువ అవుతోంది. ఎటు చూచినా అభివృద్ధినిరోధక శక్తులు బలపడుతున్నాయి. ఈ పరిస్థితులలో ఒక రాజకీయ సమస్యను తీసుకుని వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య

కృష్ణా జిల్లాలో బియ్యం మార్కెట్

మిల్లర్ల ప్రతినిధుల వాదన

విజయవాడ, జులై 18 : కృష్ణాజిల్లాలో జూన్ లాభరుకు తరువు అంచనాల ప్రకారం మిల్లర్ల దగ్గర 13,500 టన్నుల మొదటి పంటబియ్యం ఉన్నదని, జిల్లా పన్నులు ఆఫీసరు ఇటీవల జారీచేసిన ప్రకటన విషయంపై జిల్లా బియ్యం మిల్లర్ల సంఘ ఉద్యోగ ప్రతినిధులను విచారించగా వారు ఈ విధంగా ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు:

"మిల్లర్లవద్ద ఉన్న అన్నిరకాల మొదటి పంట ధాన్యము, బియ్యము జూన్ 26. తారీఖున కృష్ణాజిల్లా కలెక్టరు రిక్విజిషన్ చేశారు. వారి అనుమతిలేనిదే ఆ ధాన్యాన్ని గాని, బియ్యాన్నిగాని మేము అమ్మటానికి లేదు. తరువాత మేము కొనటం సంగతి రైతులకు 34 రూపాయలు మొదటి పంట అక్కుర్లు కొని, పట్టులు ఎగ్రేరా చెల్లించి, ప్రభుత్వం నిర్ణయించిన 63రూపాయలరేటుకు అమ్మటానికి సాధ్యపడనందున మిల్లర్లు రైతులవద్దనుండి ధాన్యం కొనటంలేదు. ప్రభుత్వంకూడా రైతులవద్దనుండి ధాన్యం మిల్లర్లకు అప్పించటంలేదు."

దాన్యానంట తాలూకు 46,400 టన్నుల బియ్యం మిల్లర్లవద్ద ఉన్నదని జిల్లాపన్నులు ఆఫీసరు ప్రకటించిన అంశాన్ని ప్రస్తావించగా "ఉన్నమాట నిజమే" అని మిల్లర్ల ప్రతినిధులు అంగీకరించారు. ఆ బియ్యాన్ని తాము వలసిన వారికి విరివిగా అమ్మలేనే ఉన్నామని స్పష్టంచేశారు.

కృష్ణాజిల్లా ప్రజలకులిసటానికినెలకు4900 టన్నుల బియ్యం కావాలని జిల్లా పన్నులు ఆఫీసరు ప్రకటనలోని అంశాన్ని పరిదృష్టికి తేగా మిల్లర్ల ప్రతినిధులు తమ ఆత్మ స్థానాన్ని ప్రకటించి ఒక్క విజయవాడ పట్టణానికే 3 లక్షల ప్రజలకు, నిత్యము వచ్చే పోయే ప్రయాణికులకు, ప్రతిరోజు కూలీ వారి చేసుకోను చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చే పాటక జనానికి ప్రతినెల సుమారు 7500 టన్నుల బియ్యం కావాలని మిల్లర్ల ప్రతినిధులు అంచనా వేశారు.

ఏథెన్స్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన

ఏథెన్సు, జులై 18 : శ్రీ జార్జి లఫానా సియాడస్—వోవాస్ నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా 30వేలమంది ప్రజలు గతరాత్రి ఏథెన్సులో ప్రదర్శనలు జరిపారు. కొత్త ప్రభుత్వం నాయకులు దేశద్రోహులని ప్రదర్శనలు ఆరోపించారు.

రాజాధిపత్యాన్ని తొలగించాలని లేదా సదుపాయపై ప్లెబిసైట్ జరపాలని వారు కోరారు.

ప్రజాస్వామ్య సంస్థలను పెద్దలుగా, పవిత్ర మంగళవారంనాడు గాని, బుధవారంనాడు గాని దేశవ్యాప్తంగా 24 గంటలసేపు సమ్మె జరపాలని కార్మిక సమాఖ్యలు నిర్ణయించాయి.



యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ ఇస్సా అబ్దుల్ లతీఫ్ బరాగ్ ఎల్‌దీన్ ఈనెల 13న భారత విదేశాంగశాఖామంత్రి శ్రీ స్వరణ్‌సింగును కలుసుకుని ముచ్చటించారు

పాలసప్లయి పథకాలకు కేటాయించిన నిధులు

ఈ సంవత్సరాంతంలోగా వ్యయపరచడానికి పశుగణాభివృద్ధి శాఖాధికారుల సభలో నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జులై 18 :

సత్వర ఫలితాలనుయిచ్చే కార్యక్రమం క్రింద విజయవాడ హైదరాబాద్ నుట్టుప్రక్కల పాల సరఫరా కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగాను, ఋణం క్రింద యిచ్చిన 62 లక్షల రూపాయలను ఈ సంవత్సరాంతంలోగా వ్యయపరచేందుకు పశుగణాభివృద్ధి శాఖాధికారుల సమావేశంలో నిర్ణయించారు.

ఈ మొత్తంలో 50 శాతం గ్రాంటుగాను, 50 శాతం అప్పుగాను కేంద్ర ప్రభుత్వం యిచ్చింది. ఈ మొత్తం ఈ సంవత్సరాంతంలోగా ఖర్చుపెట్టనట్లయితే అది మురిగి పోతుందని కేంద్ర ప్రభుత్వంనుంచి వర్తమానం వచ్చిన దృష్ట్యా ఈ పథకాన్ని శీఘ్రంగా అమలు చేయాలని పశుగణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ శాఖాధికారుల సమావేశం 10 వ తేదీన ఇక్కడ సమాప్తమయింది.

రైతులకు, పశువుల పెంపకందార్లకు వివిధ రూపాలలో సబ్సిడీలు యివ్వడం ద్వారా పొదుపు ఖర్చు చేస్తారు. సబ్సిడీలు పొందినవారు ప్రతి ఫలంగా పాల కేంద్రాలకు పాలు సరఫరా చేయాలి.

పశువుల కొనుగోలుకు, పాడి కేంద్రాల సాధన సామగ్రి కొనుగోలుకు పశుగ్రాసం సరఫరాకు ప్రతి పథకం కింద 100 కృతిమ పశు సంపర్క కేంద్రాల స్థాపనకు సబ్సిడీ యిస్తారు. సబ్సిడీలను దుర్వినియోగం చేయకుండేందుకు వాటిని వస్తు రూపంలో ఇస్తారు.

పాలు విరివిగా ఉత్పత్తి చేయడానికి దోహదం చేసేందుకుగాను అమెరికా సహాయంతో కృష్ణాజిల్లాలో మిశ్రమ పశుగ్రాస కర్మాగారాన్ని స్థాపిస్తారు. తాజా పశుగ్రాసానికి ఎక్కువ గిరాకీ వున్నందున ఈ కర్మాగారాలను ప్రైవేట్ రంగంలో నెలకొల్పడానికి అనుమతించాలని ఈ మహాసభలో ప్రభుత్వానికి సూచించారు. ఆ కర్మాగారాలు స్థాపించే వ్యక్తులకు రీ—ఫైనాన్స్ కార్పొరేషన్ తోడ్పడాలని సూచించారు.

ఈ శాఖలో వివిధ పథకాలను అమలు చేయడంలో ఎదుర్కొంటున్న యిబ్బందులను పరిశీలించి, కార్యసాధనను చురుకుగా సాగించేందుకు తగు మార్గాలను పరిశీలించేందుకు ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పాల ఉత్పత్తి అభివృద్ధి చేసేందుకు సుమారు 100 కీలక గ్రామీణ కేంద్రాలు స్థాపించాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇరువంటి కేంద్రాలు 3 మాత్రమే వున్నాయి. ఈ కేంద్రాలలో వుండే పశువుల ఆస్పత్రులలో విధిగా ఒక కృత్రిమ పశు సంపర్క కేంద్రం వుండాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తపరిచారు. ప్రతి కేంద్రం కింద ఇతోధికంగా ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

పశుగ్రాసం అధికంగా ఉత్పత్తి చేయడానికి రైతులకు సబ్సిడీలు యివ్వవలసిన అవసరం ఎంతైనా కలదని, ప్రతి సంవాయతీ సమితిలోను పశుగ్రాస ప్రదర్శనమడి స్థాపించాలని సూచించారు.

ప్రణాళికా కేటాయింపు

అత్యవసర పరిస్థితి ప్రకటనమూలంగా, పశుగణాభివృద్ధి శాఖకు తృతీయ ప్రణాళికా కేటాయింపులు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది ఆ శాఖ కొత్తగా చేపట్టే పథకాలకు 9 లక్షల రూపాయలు మాత్రమే వున్నాయి.

తృతీయ ప్రణాళికలో ఈ శాఖకు అదిలో కేటాయించిన 385 లక్షల రూపాయలను, [illegible] 185.65 లక్షలకు తగ్గించారు. ఈ [illegible] 50 లక్షల రూపాయలు కేటా[illegible] అందులో 41 లక్షలు లోగడ [illegible] కొనసాగుతున్న పథకాలకు వినియోగించారు.

కాబట్టి కొత్త పథకాలకు 9 లక్షల రూపాయలు మాత్రమే మిగులుతుంది.

అందుచేత చతుర్థ ప్రణాళికలో 550 లక్షల రూపాయల కార్యక్రమాలు చేపట్టాలని పశుగణాభివృద్ధి శాఖ యోచిస్తున్నది.

ఒంగోలుజాతి పశువులు

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఒంగోలు జాతి పశువులను గుంటూరు జిల్లానుంచి మద్రాసు ఎగుమతి చేస్తున్నందున, ఆ జాతి పశువుల సంఖ్య రోజు 100 వరకు తగ్గిపోతున్నాయి.

పశుగణాభివృద్ధి శాఖాధికారుల సమావేశంలో ఈ సమస్యపై చర్చించి, ఆ జాతి పశువుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను గురించి సిఫార్సు చేశారు. ఈ జాతి పశువులను నిర్కరుంచకుండా, పరిరక్షించేందుకు తగు విధంగా ఋణాలు యివ్వాలని సిఫార్సుచేశారు.

రాష్ట్రంలోగల 14 పశుగణాభివృద్ధి కేంద్రాలలోను పరిశోధనా విభాగాలు నెలకొల్పాలని సూచించారు. రైతులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుని, వారికి శాస్త్రీయ పద్ధతులను తెలియజేసేందుకు ప్రతి కేంద్రంలోను విస్తరణ విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు.

నెల్లూరు జాతి గొర్రెల సంపద క్షీణిస్తున్న విషయం చర్చించి, ఆ జాతిని అభివృద్ధి చేసేందుకు సూచనలు చేశారు.

పశువుల ఆస్పత్రులు

వెనుకబడిన ప్రాంతాలలో పశువుల ఆస్పత్రులు నెలకొల్పడానికి, విరాళాలకోసం, ఒత్తిడి చేయరాదని ఈ సమావేశం సిఫార్సు చేసింది.

గత 7 వ తేదీనుంచి 10 వ తేదీవరకు ఇక్కడ జరిగిన పశుగణాభివృద్ధి శాఖాధికారుల మహాసభకు పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శ్రీ ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ ఎక్కువ పశువుల ఆస్పత్రులు స్థాపించాలని గాక, ప్రస్తుతం వున్న వాటిలో సిబ్బందిని, సాధన సామగ్రి ఏర్పాటుచేసి వాటిని పటిష్టం చేయడానికి ప్రాముఖ్యం యివ్వాలన్నారు. సంచార ఆస్పత్రులు ప్రవేశపెట్టాలని శ్రీ ప్రభాకరరావు సూచించారు. ఆస్పత్రులకు ఔషధాలు ఇతోధికంగా సరఫరా చేయాలని సూచించారు.

ప్రతి జిల్లాలోను గల క్లినికల్ లేబరేటరీలను పరిశోధనా కేంద్రాలుగా పటిష్టం చేయాలని, ముఖ్యంగా విజయవాడ, హైదరాబాద్‌లోను అవసరమైన ఇతరచోట్ల ఎక్స్‌రే కేంద్రాలు ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రధాన కార్యాలయాలను విస్తృత పరచాలని, రాష్ట్ర సరిహద్దులను మూసివేయడం ద్వారా పశువుల పొరుగు వ్యాధిని నిరోధించాలని, ప్రజారోగ్యం దృష్ట్యా కసాయి శాలలను ఆధునిక పద్ధతులలో పుంచాలని ఈ సభలో సిఫార్సులుచేశారు.

వియత్నాం సమస్య:

'దురాక్రమణ చర్యలకు ప్రతీకారం తప్పదు'

అమెరికా రష్యా హెచ్చరిక

మాస్కో, జులై 18: వియత్నాంలో అమెరికా ఎప్పటికిప్పుడు కొత్తగా జరుపుతున్న దురాక్రమణ చర్యలకు ప్రతీకారం తీసుకోవలసి వస్తుందని సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ నిన్న రాత్రి హెచ్చరించారు.

తిరాలో జరిగిన ఒక సభలో శ్రీ కోసిగిన్ ప్రసంగిస్తూ అమెరికా సామ్రాజ్యవాదులు ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యము కల్పించుకోవడాన్ని తమ విదేశాంగ విధానంలోని ప్రధాన సూత్రాలలో ఒకటిగా చేశారని అన్నారు.

జారీయ వియోచన ఉద్యమాలపై సోవియెట్, వియత్నాంను లక్ష్యపెట్టే ప్రాంతంగా మార్చడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

శ్రీ కోసిగిన్ ఈ సందర్భంలో అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చట్టాల సలహాదారులతో జరిపిన సంభాషణల ఫలితంగా తమకు వైఖరిలో విపరీతం మార్పురాలేదన్న విషయం లక్ష్య ప్రధాని సంతృప్తి చేసి తీవ్ర పరిణామాలు స్వీకరించాల్సి వస్తుందన్నారు.

శ్రీ కోసిగిన్ మాస్కో సమీపంలోనున్న శ్రీ అవెరెల్ హారిమన్‌తో మూడు గంటల సేపు సంభాషించారు. శ్రీ హారిమన్ వ్యక్తిగత కారణాలపై మాస్కో వచ్చినట్లు అధికారపూర్వకంగా ప్రకటించబడినప్పటికీ, ఆయన అత్యంత ముఖ్యమైన రహస్యమైన పని మీద వచ్చినట్లు భావిస్తున్నారు.

ఎన్ క్రహమాకు హనోయ్ ఆహ్వానం: ఆక్రోపత్రిక హెచ్చరిక

అక్రా, జులై 18 : ఉత్తర వియత్నాంను సందర్శించమని ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమాకు ఆహ్వానం రావడం పట్ల మరో చైనీస్ పత్రిక తన పార్శ్వాన్ని వ్యక్తపరిచింది. వియత్నాం సమస్య పరిష్కారానికి ఈ ఆహ్వానం ఒక అశకునం అంటుందని పత్రిక పేర్కొన్నది. అయితే ఆ ఆహ్వానాన్ని ఘనా అంగీకరించినదీ లేనిదీ తెలియలేదు.

హనోయ్‌కి చైనా సుంచి హెచ్చు సైనిక సహాయం

పెకిన్, జులై 18: ఉత్తర వియత్నాంకు సహాయం చేయడానికి రష్యా సంకల్పించిన దృష్ట్యా, హనోయ్‌కి హెచ్చు సైనిక, ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి కమ్యూనిస్టు చైనా అంగీకరించినట్లు నిన్న అధికార పూర్వకంగా ప్రకటించారు.

హనోయ్ ఆర్థిక వ్యవహారాల ప్రతినిధివర్గం ఒకటి ఇటీవల పెకింగ్ వచ్చినప్పుడు ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరినదని సమైనా వార్తాసంస్థ తెలియజేసింది.

విప్లవ నాయకుని కాల్చివేత

సైగాన్, జులై 18 : రాజకీయాలతో సంబంధంగల జనరల్ ఖాన్ తదితర సైనికాధికారులపై జరిగిన విప్లవంలో ప్రముఖ పాత్ర వహించిన ఫామ్‌గాక్‌థామ్ దక్షిణ వియత్నాం భద్రతాదళాలు విమానంపై కాల్చివేశాయని సైగాన్ రక్షణమంత్రిత్వ శాఖ నిన్న ప్రకటించింది.

—:o:—

మావో సలహాకు ఉగాండా ప్రధాని కృతజ్ఞత

పెకింగ్, జులై 18 : చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత మావోజెడుంగ్, పండిన అనుభవంతో తాను ఇచ్చిన సలహాను తన పోరాటంలో భద్రపరచుకోవలసిన ఉగాండా ప్రధానమంత్రి డాక్టర్ మిల్టన్ ఒబోటే నిన్న ప్రకటించారు. చైనాలో తన పర్యటన ముగిసిన సందర్భంగా డాక్టర్ ఒబోటే, మావో జెడుంగ్‌కు తన కృతజ్ఞతలను తెలియజేస్తూ ఒక సందేశాన్ని పంపించారు. చర్చల సమయంలో మావో ఇచ్చిన సలహా, ప్రత్యాహ్వానంతో సంతృప్తిపరచినదని ఆయన అన్నారు.

చైనా ప్రధాని చౌ ఎన్‌లైతోకూడా తాను చర్చలు జరుపుతూ, సమకాలీన అంశాలపై సమాలోచనలు జరిపినట్లు ఆయన తెలిపారు.

ఫ్రాన్సులో అమెరికా విమానం అటకాయింపు

పారిస్, జులై 18—దక్షిణ ఫ్రాన్సులో లణ్యాయుధాలు తయారు చేయడానికి అవసరమైన బోటాన్‌లను విడిచేసే కేంద్రం వున్న నిషిద్ధ ప్రాంతంలో ప్రవేశించిన ఒక అమెరికన్ విమానాన్ని ఫ్రెంచి ఫైటర్ విమానాలు నిన్న దారిలోనే అడ్డగించి, పశ్చిమ జర్మనీలోని దాని స్థావరానికి తిప్పి పంపివేశాయని అధికార వర్గాలవారు వెల్లడించారు.

అమెరికా సైనికానికి చెందిన విమానం ఇలా నిషిద్ధ ప్రాంతంలోనికి ప్రవేశించడం ఇదివరకెన్నడూ జరగలేదని, నిన్నటి సంఘటనపై ఫ్రెంచి ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించినదని ఆ వర్గాలవారు తెలిపారు.

రోన్ లోయలోని పియరిలేట్ ప్రాంతంలో ఈ సంఘటన సంభవించింది.

అమెరికా ఖండన

ఫ్రెంచి అణుశక్తి సంస్థ పైగా విహరిస్తున్న ఒక అమెరికన్ గూఢచారి విమానాన్ని ఫ్రెంచి విమానాలు అడ్డగించాయన్న వార్తను పారిస్‌లోని అమెరికా సైనిక దళం (పరోపకారం విభాగం) కేంద్ర కార్యాలయం గత రాత్రి ఖండించింది.

రాస్టీన్‌నుంచి ఫ్రాన్సు వచ్చిన అమెరికా విమానం తిరుగు ప్రయాణంలో పొరపాటువల్ల దారి తప్పినదని అయితే అది నిషిద్ధ ప్రాంతంలోనికి ప్రవేశించలేదని కార్యాలయం పేర్కొన్నది.

—:o:—

ఈక్వెడార్‌లో సంఘర్షణలు

పెక్కుమంది మరణం

గయాక్విల్, జులై 18 : రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని కోరుతున్న ప్రదర్శకులకు, సైనికులకు మధ్య గయాక్విల్ నగరంలోను, క్విటోనగరంలోను జరిగిన సంఘర్షణలలో పలువురు మరణించినట్లు వార్తలు అందాయి. పెక్కుమందికి గాయాలు తగిలాయి.

గ్రామీణ కుటుంబాల ఆస్తుల స్వరూపం

60 శాతం ఆస్తులు ఎక్కువరాబడి వర్గాలకున్నట్లు రిజర్వుబ్యాంకు సర్వే

బొంబాయి, జులై 15— దేశంలో గ్రామీణ కుటుంబాల వారి ఆస్తుల మొత్తం విలువలో 60 శాతం ఆస్తులు ఎక్కువ రాబడి వర్గాల వారికి (రు. 10,000 అంతకుపైన ఆస్తులున్నవారు) ఉన్నట్లు రిజర్వు బ్యాంకు జరిపిన పరిశీలనవల్ల తెలుస్తున్నది. గ్రామీణ కుటుంబాల మొత్తం సంఖ్యలో ఎక్కువ రాబడి వర్గాలవారు దాదాపు 13 శాతం మాత్రమే ఉన్నారు.

గ్రామీణ కుటుంబాలలో సుమారుమి 30 శాతం కుటుంబాల వారికి రు. 1000 కన్న తక్కువ ఆస్తులు ఉన్నాయి. గ్రామీణ కుటుంబాల మొత్తం ఆస్తులలో వీరి ఆస్తులు 2.5 శాతం మాత్రమే

1961—62 సంవత్సరం తాలూకు గ్రామీణ ఋణం, పెట్టుబడుల విషయమై రిజర్వు బ్యాంకు అఖిలభారత సర్వేను జరిపింది. రిజర్వు బ్యాంకు తాజా బులిటన్‌లో సర్వే ఫలితాలను ప్రకటించారు.

రైతు కుటుంబాల ఆస్తుల మొత్తం గ్రామీణ కుటుంబాల ఆస్తులలో 91.6 శాతం ఉన్నాయి. 1961 ఆఖరుకు మొత్తం ఆస్తులు రు. 36,856 కోట్లు అని అంచనా.

1961 డిసెంబరు నాటికి గ్రామీణ కుటుంబాలలో 50 శాతం పైచిలుకు వారి ఆస్తులు కుటుంబానికి రు. 2,500 కన్నా తక్కువగా ఉన్నాయి. వారి ఆస్తులు దేశం మొత్తం ఆస్తులలో పది శాతానికి కన్నా తక్కువగా ఉన్నాయి.

సుమారు 18 శాతం గ్రామీణకుటుంబాల వారికి కుటుంబానికి రు. 500 కన్నా తక్కువ ఆస్తులు ఉన్నాయి. మొత్తం ఆస్తులలో వీరి ఆస్తులు 1 శాతం కన్నా తక్కువ.

గ్రామీణ కుటుంబాలలో సుమారు మూడో వంతు వారికి కుటుంబానికి రు. 2,500 రు. 10,000 మధ్యలో ఆస్తులు ఉన్నాయి. వీరి ఆస్తుల మొత్తం ఆస్తులలో సుమారు 32 శాతం ఉన్నాయి.

కుటుంబానికి రు. 2,500 కన్నా తక్కువ ఆస్తులు కలవారు రైతు కుటుంబాలలో 41 శాతం ఉంటే అటువంటి వారు రైతు కాని ఇతర కుటుంబాలలో 86 శాతంవరకు ఉన్నాయి.

జులై 1961 నుండి జూన్ 1962 వరకు గ్రామీణ కుటుంబాల వారు వ్యవసాయానికి, వ్యవసాయేతర వ్యాపారానికి, ఇళ్ళకు ముప్పుగు వాటికి పెట్టిన పెట్టుబడిని గూర్చి అంచనా వేశారు. గ్రామీణ కుటుంబాలలో దాదాపు 44 శాతం కుటుంబాలు సగటున కుటుంబం రు. 217ం పెట్టుబడి చొప్పున వ్యవసాయానికి ఈ పెట్టుబడి పెట్టారని, వారు పెట్టిన మొత్తం ఖర్చు సుమారు రు. 653 కోట్లు అని తెలుస్తున్నది.

వ్యవస్థాయేతర వ్యాపారానికి పెట్టుబడి పెట్టిన గ్రామీణ కుటుంబాలు 6 శాతం మాత్రమే ఉన్నాయని, సగటు వ్యయం కుటుంబానికి రు. 106 చొప్పున, మొత్తం ఖర్చు దాదాపు రు. 44 కోట్లు ఉన్నట్లు తెలుస్తున్నది.

రైతు కుటుంబాల వారి ఆస్తులలో సుమారు 64 శాతం భూముల రూపంలో, 19 శాతం పశు రూపంలో, 8 శాతం పశువుల రూపంలో ఉన్నవి. 6 శాతం ఇంటికి సంబంధించిన మన్నిక గల వస్తువులు, 3 శాతం వ్యవసాయం, ఇతర వ్యాపారం రవాణా పనులకు అవసరమైన సామగ్రి రూపంలో ఉన్నాయి.

వ్యవసాయంపై పెట్టిన మొత్తం పెట్టుబడి రు. 653 కోట్లు. అందులో భూమి, పశువులపై పెట్టిన పెట్టుబడి వ్యవసాయానికి పెట్టిన మొత్తం పెట్టుబడిలో సుమారు 2/3వ వంతు ఉన్నది.

వ్యవసాయంపై రాష్ట్రాలన్నిటిలో పెట్టిన ఖర్చులో ముఖ్యమైన అంశాలు రాష్ట్ర వ్యాప్తంగా భూముల కొనుగోలు, పశువుల కొనుగోలు, అయిదు రాష్ట్రాలలో ఈ రెండు అంశాలపైన ఖర్చు మొత్తం ఖర్చులో 70 శాతానికి పైగా ఉన్నది. ఆ రాష్ట్రాలు బీహారు, పంజాబు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్. ఆంధ్ర, అస్సాం, కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సాలలో ఈ ఖర్చు మొత్తం ఖర్చులో 50 శాతం, 70 శాతం మధ్య ఉన్నది.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్యశ్రీ గ్రంథే

రఘురామగుప్తగారి పర్యటన

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి, డయాబెటిస్, (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు. పరిణామశూలలు. (కడుపు నొప్పులు). సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ 5– (పాతరోగులకు సలహా ఉచితము)

గమనిక : ఔషధములు తీసుకొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసం రు 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగతా పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి.గ పంపబడును. ఇచ్చిన మందులు ఏపరిస్థితులలోనువాపస్‌తీసికోబడవు, తీసికొన్నఅడ్వాన్సులు వాపస్‌యివ్వబడవు

కడప : 21–7–65 బుధవారము అప్పుఅయ్యర్ హోటల్ ఫోన్. 39.
తిరుపతి : 22–7–65 గురువారము డా. గోపినాథ్‌గారి యిల్లు జి. యం, వీధి
గూడూరు: 23–7–65 శుక్ర వగలు 12 నుండి సా. 4 మోడరన్ హోటల్
విజయవాడ–2: 25 ఆదివారము 26 సోమ. వగలు 12 గంటలవరకు మోడరన్ కేఫ్, గవర్నరుపేట, ఫోన్ 2533
రాజమండ్రి: 27–7–65 మంగళవారం నుండి 28 బుధవారం వగలు 12గ ం. వరకు బిల్లా లాడ్జి, జండాపంజా వీధి. (హోటల్‌మార్పు గమనింపవలెను).
కాకినాడ : 29–7–65 గురువారం ఉ. 9 నుండి సా. 3 గం. వరకు సత్యా లాడ్జింగు, మంత్రిప్రగడవారి వీధి
విశాఖ–4 : 30–7–65 శుక్రవారం వగలు 2 గం. నుండి సా. 6 గం. వరకు కనకదుర్గా నివాస్, లాడ్జింగు &బోర్డింగు, డాబాగార్డెన్స్, ఫోన్ నెం. 2288
భీమవరం : 1–8–65 ఆదివారము మైసూరుకేఫ్, వైరోడ్ ఫోన్ నెం. 166
పిఠాపురం: 2–8–65 సోమవారం అన్నపూర్ణా లాడ్జి, బస్‌స్టాండువద్ద
హైదరాబాదు: 3–8–65 మంగళవారము వగలు 2 గం. నుండి 4 వ తేదీ బుధవారం వగలు 12 గం. వరకు శంకరపేర్ హోటల్. ఆఫ్‌జల్‌గంజి, ఫోను 41817
కర్నూలు : 5–8–65 గురువారము రవిప్రకాశ్ లాడ్జింగ్, ఫోన్ 300
గుంతకల్లు: 6–8–65 శుక్ర వ. 11 నుండి సా. 3 బృందావన్‌లాడ్జి రీగల్‌దగ్గర
అనంతపురం : 7–8–65 శనివారం శాంతినివాస్, రిఫ్రెషింగు రూమ్స్
హిందూపురం:8–8–65 ఆది వగలు12నుండి 4 గం.వరకునంజుండేశ్వర బిల్డింగ్స్,
బెంగుళూరు–9: 9–8–65 సోమవారం వగలు 2 గం,నుండి సా. 6 గం, వరకు రాజమహల్ హోటల్, ఫోన్ 73091
బళ్లారి: 11–8–65 బుధవారం వగలు 1 గం. నుండి సా, 6 గంటల వరకు గార్డెన్ హోటల్, ఆదోని బస్‌స్టాండువద్ద ఫోన్ నెం. 286.

ఫోన్ నెం: 22
టెలిగ్రామ్సు: LEPSIN (లెప్సిన్)
మార్కాపురం (P. O.)
కర్నూలు జిల్లా. (A P.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్సు
పి. బి. నెం. 26

లూప్–కొత్త, సౌకర్యవంతమయిన, ఉచిత కుటుంబ నియంత్రణ విధానము. మీకు సమీపంలోగల కుటుంబ సంక్షేమ నియంత్రణ కెంద్రంనుండి తెలుసుకొండి

DA 65/38.3

రాష్ట్ర వార్తలు

అధిక ధరకు బియ్యం అమ్మకాలు

భీమడోలు, రామచంద్రపురంలలో అరెస్టులు

విజయవాడ, జూలై 17 : స్పెషల్ ఫుడ్ కంట్రోలిజ్స్ యూనిట్, పి.డి. వాల్తేరు జోను, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు, విజయవాడ తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలో బియ్యం దొంగ వ్యాపారం చేసిన సంఘటన పట్టుకున్నారు. అక్కడ్నుంచి బియ్యాన్ని కిలో 75 పైసలు అమ్ముతున్నారన్న నేరానికి ఒక బియ్యం మిల్లు యాజమాని, ఆతని గుమాస్తాను అరెస్టుచేశారు. అక్కడ్నుంచి కంట్రోలు ధర కిలో 65 పైసలు. ఆంధ్రప్రదేశ్ బియ్యం కంట్రోలు ఆర్డరుక్రింద, ఆంధ్రప్రదేశ్ ఆహారపదార్థాల వ్యాపారస్థుల లైసెన్సింగ్ ఆర్డరుక్రింద చేయగా రామచంద్రపురం పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు.

తూర్పు గోదావరిజిల్లా భీమడోలులో కూడా అక్కడ్నుంచి 71 పైసలకు అమ్మినందుకు ఒక మిల్లు భాగస్వాములు ఇద్దరిని పోలీసు అరెస్టుచేశారు. భీమడోలు పోలీసు స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టరుచేశారు. భీమడోలు పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తుచేస్తున్నారు.

రాజకీయ బాధితులకు భూముల పంపిణీ

రెవిన్యూమంత్రి హామీ

ఖమ్మం, జూలై 16 : ఖమ్మం జిల్లాలో రాజకీయ బాధితులకు ఇంతవరకూ ప్రభుత్వ పక్షాన భూమి లభించని అంశాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి ఇటీవల శ్రీ జె. వెంగళరావు వాయిదాన జిల్లా రాజకీయ బాధితుల పక్షాన శ్రీయుతులు హిరాలాల్ మౌర్యా, లక్కిలేని పరమయ్య, జె. కొండలరావు ప్రభృతులు సాకల్యంగా వివరించారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ విషయమై అతి కాలంలో ఒక పరిశీలన సంఘాన్ని "ప్రతి జిల్లాకు పంపగలమనీ, తుపాకి ఈ సమస్య త్వరలో పరిష్కరింపబడగలదనీ హామీ ఇచ్చారు.

జిల్లాలో ప్రభుత్వ భూములను ఎందరో అక్రమంగా స్వాధీన పరుచుకొని, స్వాధీనంలో ఉంచుకున్నారనీ, అట్టి భూములన్నీ వెంటనే స్వాధీన పరుచుకొని ప్రభుత్వం రాజకీయ బాధితులకు కేటాయించాలని శ్రీ వెంగళరావు మంత్రికి సూచించారు.

రాజమండ్రిలో ఒక వ్యక్తి మృతి

అనుమానంపై పోలీసుల దర్యాప్తు

రాజమండ్రి, జూలై 16 : కొత్తపల్లి గ్రామస్థుడు జనపరెడ్డి కృష్ణారావు (50) అనే వ్యక్తి నిన్న మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ మెయిన్‌రోడ్డులోని చిన్న వంతెనపై ఎదురుగామన్న వీధిలో మరణించాడు. పోలీసులు శవంచాయితీ జరిపారు. మరణానికి దారితీసిన పరిస్థితులను గురించి అనుమానించబడుతున్నది. ఈ సమాచారం అందిన వెంటనే మరణించిన వ్యక్తి అల్లునాలు ఇక్కడకు వచ్చారు. కృష్ణారావుపడ్డ సొమ్ము ఏమీ లేదనీ, అయితే పర్సు కురుస్తున్నందున వారాయి సైదపిందున మరణించారని ఆయన సోదరుడు చెప్పారు. కృష్ణారావు కాకినాడ నుంచి తిరిగివస్తున్నాడనికూడా ఆయన సోదరుడు చెప్పారు. (స్వ.వి.)

ఏలూరు యువజన కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

ఏలూరు, జూలై 16 : ఏలూరు పట్టణ యువజన కాంగ్రెసు సభ్యులు అసెంబ్లీ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ గుత్తా జాగభూషణం అధ్యక్షతన జిల్లా కాంగ్రెసు భవనములో సమావేశమై ఈ దిగువవారిని ఎన్నుకున్నారు.

సర్వశ్రీ పటగర్ల రామమోహనరావు (ప్రధాన కార్యదర్శి) బంటుపల్లి పుష్పయ్య, బయ్యన రంగారావు (కార్యదర్శులు), కె. పి. రాజు కె.వి.ఆర్.ఎస్. బాలసుబ్బారావు (జిల్లా ప్రతినిధులు) పాటిమళ్ల వెంకటప్పట్టిరాజు, దంటు రాంబాబు, మహమ్మద్ జానీ సాహెబ్, దుర్గాసి సూర్యనారాయణ, లాచేటి వెంకటేశ్వరరావు, పి. భరతరావు (కార్యవర్గ సభ్యులు).

తూర్పుగోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్నికలు

రాజమండ్రి, జూలై 15 : తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు కార్యనిర్వాహకులు, రాష్ట్ర లభిధారత సంఘాల ప్రతినిధుల ఎన్నికలు మొట్టమొదటి రోజున శ్రీ కాండ్రు వీరన్న (శాసనసభ్యుడు) నిర్వహించారు.

జిల్లా యువజన కాంగ్రెసుకు శ్రీ పత్తి పెద పీరారెడ్డి (రావులపాలెం) ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ రాజా కన్నబాబు (పెద్దాపురం) ఎం. వసుకుందరరెడ్డి (రాజమండ్రి) కార్యదర్శులుగాను ఎన్నికయ్యారు.

శ్రీ చిట్టిబాబు (తుని) రాష్ట్ర యువజన కాంగ్రెసుకు ప్రతినిధిగాను, శ్రీ వల్లూరి రామకృష్ణచౌదరి (రామచంద్రపురం) లభిధారత యువజన కాంగ్రెసుకు ప్రతినిధిగాను ఎన్నికయ్యారు. (స్వ. వి.)

నెల్లూరులోని నమరిలా (ప్రైవేట్) ఎమెండ్ యువజనులు, కార్మికులు మధ్య ఎప్పుడు వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక న్యాయస్థానం వారి [illegible]

విజయనగరంలో బియ్యం కొరత

శ్రీకాకుళం జిల్లానుంచి సరఫరా నిలిపివేసిన ఫలితం

విజయనగరం, జూలై 17: అధికారులు గత 15 రోజులనుంచి శ్రీకాకుళం జిల్లానుంచి విశాఖ పట్నం జిల్లాకు బియ్యం సరఫరా పై ఆంక్షలు విధించినందున ఇక్కడ బియ్యం మార్కెట్‌లో పరిస్థితి తీవ్రమవుతున్నది. బియ్యం స్వేచ్ఛగా రవాణా చేసుకొనేందుకు ఇంతవరకు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలను ఒకే మండలంగా ఏర్పాటు చేశారు. విశాఖపట్నం కొరత జిల్లా అయినందున ఈ జిల్లా లబ్దిదారులకు తగినంత సరుకు శ్రీకాకుళం జిల్లానుంచి వచ్చేది.

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి ఇటీవల ఈ జిల్లాలో పర్యటించినప్పుడు బియ్యం పర్మిటులు మంత్రిని కలుసుకొని, ఈ జిల్లా లబ్దిదారులకు శ్రీకాకుళం జిల్లా తీర్పులేక పోయినందున తూర్పు గోదావరి జిల్లాను కూడా ఈ మండలంలో చేర్చాలనిసూచించారు. ఆహారశాఖ మంత్రి ఈ సూచనను అంగీకరించలేదు. అయితే జిల్లాలో అత్యవసర పరిస్థితివెదుర్కొనేందుకు తక్షణం తూర్పుగోదావరి జిల్లానుంచి వెయ్యి టన్నుల బియ్యం సరఫరా చేయుటకు మంత్రి వాగ్దానం చేశారు.

అయితే ఇంతవరకు ఏ విధమైన సరఫరా జరగలేదు. అంతేగాక శ్రీకాకుళం జిల్లానుంచి బియ్యం రవాణా పై కూడా ఆంక్షలు విధించారు. విజయనగరం మార్కెట్‌లో రెండు రోజులకు సరిపడిన బియ్యం నిల్వలు మాత్రమే ఉన్నాయని వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ నారాయణం విశ్వనాథం చెప్పారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం అదుకొనకపోతే పరిస్థితి మరింత క్లిష్టంగా కాగలదని ఆయన వివరించారు.

గత మూడు నాలుగు రోజులనుంచి నాణ్యమైన బియ్యం విక్రయం జరగడం లేదు. అయితే తక్కువ రకం బియ్యం అన్ని చోట్ల కిలోగ్రాము రూపాయనుంచి 112 పైసల వరకు విక్రయం జరుగుతున్నది. ధర ఇంకా పెరగగలదని భావిస్తున్నారు. (స్వ.వి.)

ప్రణాళికా పెట్టుబడికి అదనపు పన్నులు

రంగా నిశిత విమర్శ

నిడుదవోలు, జూలై 16 : చతుర్థ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడులకు 3 వేల కోట్ల రూపాయలను అదనపు పన్నులద్వారా సమకూర్చాలని జాతీయ అభివృద్ధిమండలి ఇటీవల తీసుకున్న నిర్ణయం గురించి లోక్ సభలో స్వతంత్రపార్టీ నాయకుడు ఎన్.జి. రంగా ఇక్కడ మాట్లాడుతూ ఏ వర్గాల ప్రజలనుంచి ఈ కొత్త లేదా పాత పన్నులు వసూలు చేస్తారని ప్రశ్నించారు.

శ్రీ రంగా మొన్నరాత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తృతీయ ప్రణాళికా లక్ష్యాలు 1970 నాటికికూడా సాధించబడవని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించారని తెల్పారు. చతుర్థ ప్రణాళికా లక్ష్యాలు ఎన్నికల వాగ్దానాలుగా మాత్రమే వినియోగపడగలవని రంగా విమర్శించారు. ఆహారరంగంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి విమర్శించగా, దీనాలాంటిదుస్థితి ఈ ప్రభుత్వానికి సహాయపడేందుకు విదేశప్రభుత్వాలు ఇవ్వగించడంలేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎన్.సింగ్ వాపోతున్నారని ఆచార్య రంగా ఈ సందర్భంలో ఉటంకించారు.

"పన్నుల భారంతో కృంగిపోతున్నట్లు అన్ని వర్గాలవారు ఫిర్యాదులు చేస్తున్నారు. దిగుమతులు తగ్గిపోతున్నాయి. తత్ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తులు తగ్గుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని నిరోధించడంలేదు. విదేశాలతో రూపాయకు విలువ కన్పించడంలేదు. భారతదేశం స్వేచ్ఛా వ్యాపారంతో నిండా మునిగి రావడానికి చిరకాలంగా బంగారంమీద ఆధారపడి ఉంది. అయితే ప్రభుత్వం బంగారం కదలకుండా చేసింది" అని రంగా పేర్కొన్నారు.

భారత ప్రజలను దుర్భర పరిస్థితులకు, ఇంకెంత కాలం ఉండగలదో ఎవరూ వూహించజాలరని పేర్కొన్నారు.

సరియైన ప్రాతినిధ్యంగల బాధ్యతయుతమైన నాయకత్వంలో ప్రణాళికా లక్ష్యాలకు కొత్తరూపం ఇవ్వడానికి జాతీయ స్థాయిలో కృషి జరిపేందుకు ఇప్పటికే ఆలస్యమైందని ఆయన వివరించారు. మనకు లభించే వనరులతో, అన్ని వర్గాల పరిపూర్ణ సహకారముతో ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించవలసిన అవసరము ఉంది, అప్పుడు మాత్రమే విదేశీ సహాయం నిర్మాణాత్మకమైన పాత్ర వహించగలదని ఆయన అన్నారు.

పొన్నూరులో సబ్ ట్రజరీ ఏర్పాటు ఆవశ్యకత

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ శతవార్షికోత్సవంలో విజ్ఞప్తి

పొన్నూరు, జూలై 16 : పొన్నూరు సమితిలోని 58 గ్రామాలప్రయోజనాల దృష్ట్యా పొన్నూరులో సబ్—ట్రెజరీ ఏర్పాటుచేయాలని గత ఆదివారము ఇక్కడ స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శత వార్షికోత్సవాల సందర్భంలో జరిగిన సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ ఉత్సవాలకు జిల్లా రిజిస్ట్రార్ శ్రీ వి. మధుసూదనరావు అధ్యక్షత వహించారు.

పొన్నూరు మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొత్తమాసు కృష్ణారావు ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ లంకయ్య నివేదిక సమర్పించారు.

1865 జనవరి 1వ తేదీన ఇక్కడ సబ్—రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. 1885లో భవనం నిర్మించారు. ఇంతవరకు ఇక్కడ 91 మంది సబ్ రిజిస్ట్రార్లుగా పనిచేశారు. శ్రీ వి.వి. పున్నయ్యచౌదరి వందన సమర్పణ చేశారు.

బందరులో జూదగాండ్రు వ్యభిచారిణుల అరెస్టు

బందరు, జూలై 15 : స్థానిక పోలీసు డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం. జగన్నాథరావు పర్యవేక్షణ కింద పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వాసుదేవరావు, రాబర్ట్ సబ్‌పేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఎస్.ఎన్. రెడ్డి 12వ తేదీ రాత్రి పట్టణంలో దాడులు జరిపి వీధులలో అసభ్యతంగా ప్రవర్తిస్తున్న నలుగురు స్త్రీలను అరెస్టుచేశారు. వారిపై భారతీయ శిక్షాస్మృతిలోని 294వ సెక్షన్ కింద నేరం నమోదుచేశారు. స్థానిక మొదటి తరగతి జెంటిమేజిస్ట్రేటు శ్రీ పి. సీతారామయ్య వారిని తులకు ఒక్కొక్కరికి జరిమానా వందన జైలు శిక్ష విధించారు. పోలీసులు అదేరోజున ముగ్గురు వ్యభిచారులనుకూడా అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. వారికికూడా శిక్షలు విధింపబడినవి.

గతనెల 30వ తేదీన పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వాసుదేవరావు సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీ ఎం. శేషగిరిరావుసహాయంతో పొట్టిలి పేటలో ఒక క్లబ్‌పై దాడిచేసి 13 మంది జూదగాండ్రను అరెస్టు చేశారు. వారి వద్ద 51 రూపాయల 26 పైసలు స్వాధీనపరచుకున్నారు. నిందితులను బెంచికోర్టులో హాజరు పరచగా జరిమానాలు విధింపబడినవి.

హోటలు యజమానుల సంఘం

రాజమండ్రి, జూలై 8—శ్రీ వి. అప్పారావు అధ్యక్షతన జరిగిన రాజమండ్రి హోటల్సు యజమానుల సంఘ సాధారణ వార్షిక సమావేశం ఇటీవల జరిగింది. సంఘ మాజీ కార్యదర్శికి దివంగత సభ్యులు నివాళి కట్టారు. : శ్రీ వి. అప్పారావు (అధ్యక్షుడు), శ్రీ ఎస్. ఎస్. బాల (కార్యదర్శి), శ్రీ కె. విశ్వేశ్వరరావు (సహాయ కార్యదర్శి) తిరిగి నేడు ప్రకటనగా ఎన్నికైనారు. అదేరోజు శ్రీ ఎ. గాను, శ్రీ వెంటెం వీరాంజనేయులు ఎకగ్రీవంగా ఎన్నికైనారు. వారిలో శ్రీ దాసు సోమరాజు శ్రీ రాజగోపాల్ న్యాయవాదులు.

బందరులో మద్యపాన నిర్మూలన కార్యక్రమం

అధికారుల చర్యలు

బందరు, జూలై 13—బందరులో కేంద్ర జాతీయ, మద్యపాన నిర్మూలన, నివారణ ప్రత్యేక సభలు నిన్న పట్టణములో అనేకచోట్ల ప్రారంభమయినవి. యూనిట్ ఆఫీసరు శ్రీ ఎస్. రామకృష్ణనాయుడు అధ్యక్షతన ఒక యూనిట్ ఆరుగురు 6 వరకు పట్టణములో ఇంటింటికి తిరిగి టీలు వేయటం, పురపాలక సంఘం ఆరోగ్యాధికారి డాక్టర్ కె. వి. వి. సుబ్బారావు సహకారంతో జరుగుతున్నది. ఈ సభలు అనేకం కావటం ఇక్కడ భవి ప్రభవమని తెలుస్తున్నది. (స్వ.వి.)

మంగళగిరి, జూలై 15 : స్థానిక శ్రీ నీలకంఠ సమర్థ సాధక గ్రామసేవా సమితి పరిధిలో సంఘం సహకార శాఖ ఇటీవల శ్రీ పిచుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. 1963—66 సంవత్సరానికి శ్రీ పిచుల వెంకటేశ్వరరావు అధ్యక్షులు కార్యదర్శిగాను, నిర్వాహకులు శ్రీ దాసిన్ వీరాంజనేయులు, శ్రీ కృష్ణగారిలను సంవత్సరానికి ఎన్నుకున్నారు.

గుంటూరుజిల్లాస్కౌట్స్ శిబిరం కేంద్ర భవనం

తాడికొండలో ప్రారంభోత్సవం

తాడికొండ, జూలై 14 : గుంటూరుజిల్లా భారత్ స్కౌట్స్, గైడ్సు శిక్షణ శిబిరం కేంద్ర భవనానికి ఇటీవల తాడికొండలో జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసచారి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బి. రంగారావు సభాధ్యక్షత వహించారు. శ్రీ కాయల అప్పయ్య చిత్రపటాన్ని శ్రీ గుడివాడ పుల్లారావు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ చిత్రపటాన్ని డా. సి. పానుమంతరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. పి.డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. సీతారామరాజు భవన వివరాలను సమర్పించారు. సర్వశ్రీ ఎస్.ఎం. హెచ్. షఫీ, సి. ఎస్. మధుసూదన్, సి. హెచ్.కె. సిద్ధాంతి, కుమారి డి.ఎస్. లక్షదేవి, శ్రీమతి కె.ఎం. సుగుణ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

విశాఖ యువజన కాంగ్రెసు కార్యవర్గం

విశాఖ పట్టణం, జూలై 12—పట్టణ యువజన కాంగ్రెసు సంఘ కార్యవర్గ ఎన్నికలు శ్రీ తుమరి పట్టాభిరామయ్య పర్యవేక్షణలో ఇటీవల జరిగాయి.

ఎన్నికైన సభ్యులు : ప్రధాన కార్యదర్శి : శ్రీ ముదుకొండ వెంకటేశ్వర్లు. కార్యదర్శులు: శ్రీయుతులు రంధి రామసంద్రరావు, బుద్ధ జగ్గారావు, పుత్తూడ వెంకటేశ్వరరావు, వి. వెంకటేశ్వరరావు, కొడాల అప్పారావు, ఆయంపాక లాహారావు, కొడాల జగ్గారావు, పుట్టా బంగారాజు, పి.హెచ్. ప్రసాద్‌రావు, ఎ. ఎస్. సూర్యారావు, శ్రీమతి పి. సన్నాయమ్మ

జిల్లా ప్రతినిధులు : శ్రీ దాసు సోమరాజు శ్రీ రాజగోపాల్ న్యాయవాదులు.

బందరులో మహాచి

చేనేత సహకార సంఘాలు

సహకారరంగం తీసుకొన బోదని శ్రీ రామస్వామి హామీ

చీరాల, జూలై 14: చేనేత సహకార సంఘాలను సహకార రంగం తీసుకొనబోదని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ లోట రామస్వామి ఇక్కడ హామీ ఇచ్చారు. చీరాల చేనేత సహకార సంఘం వారు 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన భవనానికి శ్రీ రామస్వామి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

చేనేత సహకార సంఘాలు ప్రత్యేక శాఖాధిపతికి వస్త్రగింపే ప్రతిపాదన కలదని శ్రీ ప్రగడకోటయ్య ఆందోళన వెలిబుచ్చగా మంత్రి పై విధంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎ. కోటయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు. సర్వశ్రీ బి. కోటయ్య, గుర్రం మల్లయ్య ప్రభృతులు ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ రామస్వామి సహకారమంత్రుల్లు సభ్యులకు పూర్తిగా ఉపాధి కల్పించలేనందని చేనేత సంఘాలసమర్థించాలని.

అంతకు ముందు మహాత్మాగాంధి చిత్రపటాన్ని శ్రీ ఆర్. దేవేంద్రనాథం, పండిత నెహ్రూ చిత్రపటాన్ని శ్రీ వి. నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

శ్రీ బాలమురళీకృష్ణకు వరంగల్‌లో సన్మానం

వరంగల్లు, జూలై 14 : ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణగారిని స్థానిక నటరాజ గాన కళా సమితివారు సన్మానించారు. కళా సమితి అధ్యక్షులు డా. టి. ఎస్. మూర్తి సన్మానపత్రాన్ని చదివి శాలువతో సత్కరించారు.

తర్వాత శ్రీ మురళీకృష్ణ సుమారు 3 గంటలపాటు గానంచేసి శ్రోతలను తన్మయులను చేశారు. శ్రీ మారెళ్ల కేశవరావు వాయులీనం, శ్రీ వి. రమణకరరావు మృదంగం వాయించారు.

మార్కాపురంలో సహకార బ్యాంకు ప్రారంభోత్సవం

మార్కాపురం, జూలై 15 : మార్కాపురం పట్టణ సహకార బ్యాంకును శ్రీ గుడెలి లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భములో జరిగిన సభలో నిర్వాహకులు, జంకె రామిరెడ్డి, వి. పరిసింహారావు, ఎ. వి. రమణయ్యగారలు ప్రసంగించారు. సర్వశ్రీ వి. పరిసింహారావు, గ్రంథి శ్రీనివాసరావు, జంకె రామిరెడ్డి, డా. ఎస్. వెంకటేశ్వర్లు, గోవిందయ్య, చిర్లంచెర్ల వెంకటసుబ్బయ్య గారలతో తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటుచేశారు.



ఇటీవల గిద్దలూరులో జరిగిన కర్నూలుజిల్లా రాజకీయ సహకారానికి ఊతమిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దేవులున్నప్పుడు తీసిన చిత్రం.

స్వప్రయోజనాలకు అతీతంగా సహకారసంస్థల నిర్వహణ

వరంగల్ సదస్సులో శ్రీ రామస్వామి సూచన

వరంగల్, జూలై 17: సహకార సంస్థలను స్వార్థపరుల ప్రయోజనాలకు అతీతంగా వుంచేందుకుగాను, వాటి ప్రజాస్వామ్య ప్రాతిపదిక్య స్వరూపాన్ని పరిరక్షించవలసిన అవసరం ఎంతైనాకలదని ఆంధ్ర ప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ లోటరామస్వామి చిన్న ఇక్కడ పక్కాటించారు.

సహకార సంస్థల నిర్వహణపై ఇక్కడ జరిగిన సదస్సుకు మంత్రి శ్రీ రామస్వామి ప్రారంభోత్సవం చేస్తూ, సహకారసంస్థలను స్వదేశం సమృద్ధం చేసేందుకు గాను, వాటి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచేందుకు సకల చర్యలు తీసుకోవాలని అన్నారు. సహకార బ్యాంకులను కట్టుదిట్టం చేసేందుకు వాటికి రిజర్వుబ్యాంకు వారు కనీసం మరో 20 సంవత్సరాలు ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలని శ్రీ రామస్వామి సూచించారు. ఈ సందర్భంలో సరియైన నాయకత్వం వుండాలని, విద్యపరిపాలనలో అధికారుల జోక్యం సాధ్యమైనంతవరకు తగ్గించాలని శ్రీ రామస్వామి వివరించారు.

మాజీ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ ప్రసంగిస్తూ సహకార సంస్థలు సక్రమంగా పని చేసేందుకు అధికార, అనధికార ప్రతినిధులపై తగు పర్యవేక్షణ వుండాలని అన్నారు. అధికార దుర్వినియోగం, నిధులను దుర్వినియోగం చేసే వారిపై, వారు ఏ స్థానాలలో ఉన్నా ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవాలని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

చేనేత సహకార సంఘాలకు ఆప్కారీ కంట్రాక్టులు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు

వరంగల్ సభలో మంత్రి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, జూలై 13 : వందల గ్రామాలలోనివేలకు పైన్న పెద్ద గ్రామాలను విడగొట్టి నాలుగైదు గ్రామాలుకలిపి సహకార సంఘాన్ని స్థాపించేందుకూ ఆ సంఘాలకు ఆబ్కారీ కంట్రాక్టు విచ్చేందుకూ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, రాష్ట్ర అబ్కారీశాఖ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు చెప్పారు. శనివారం వరంగల్లులో 400 గ్రామ సహకార సంఘాలకు కంట్రాక్టు ఇస్తారని, చిత్తశుద్ధితో జనచేయు సభ్యులుగల సంఘాలకు పెట్టుబడికోసం అప్పుగా ఇచ్చేందుకు వచ్చే సంవత్సరంనుండి 10 లక్షలు కేటాయించాలను కుంటున్నట్లు, గ్రామ సహకార సంఘాలు కనులు పాలకు (½ శాతం పెచ్చింపునుండి నగం తగ్గించబడుతుంటున్నట్లుకూడా ఆబ్కారీమంత్రి చెప్పారు.

జిల్లా గీత పారిశ్రామిక సంఘ తృతీయ వార్షిక మహా సభలను శ్రీ అప్పారావు నిన్న ప్రారంభించారు. మొగిలయ్య స్మారక భవనంలో జరిగిన ఈ మహాసభలకు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఉదయం కాంగ్రెసు జండా ఎగురవేయడంతో సభలు ప్రారంభమైనవి. మధ్యాహ్నం ప్రతినిధులు సహపంక్తిలో సమస్యలు చర్చించుకొని కొన్ని తీర్మానాలు చేశారు. ఆ తీర్మానాలను మహాసభా వేదికమీద చదివి వినిపించారు.

మధ్యాహ్నం వరంగల్‌జిల్లా గ్రామాల నుండి మహాసభలకు వచ్చిన హరిశ్చాయిమలలో పెద్ద ఊరేగింపు జరిగింది. అనంతరము సభ జరిగింది.

శ్రీ మాచర్ల జగన్నాథం స్వాగతోపన్యాసం చేశారు. మంత్రులిద్దరకు సన్మాన పత్రాలు సమర్పించారు. గ్రామాల గీత పారిశ్రామికులకు మంత్రులిద్దరికీ పూలదండలు వేసి విజ్ఞప్తిపత్రాలు సమర్పించారు.

గ్రామ గీత సహకార సంఘాల కంట్రాక్టు అద్దె సాలుకు (¼ శాతం పెచ్చింపు రద్దు చేసి, సంఘాలకు పెట్టుబడిగా కొంత డబ్బు ఇచ్చుకోవాలనీ, పట్టేదారు భూములలో ఉండేట్లు నిషేధంలో భూస్వామికి ఉన్న రిజర్వేషన్ అధికారాలు ఎవరికి నష్టంలేని రీతిలో తిరిగి నిర్వచించాలనీ, చిన్నచెట్లకు ఉచితంగానైనాకర్రు వేయాలనీ పెద్దగ్రామాలు గ్రామాలను విడగొట్టి, గ్రామ సహకార సంఘాలకు కంట్రాక్టు ఇవ్వాలనీ, నగరంలో కాంపౌండు పద్ధతిలో ఒకే దుకాణంద్వారా అమ్మించాలనీ, కోరుతూ తీర్మానాలు చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డిగారు తమ ఉపన్యాసంలో గీత పారిశ్రామికులు సమస్యలన్నింటినీ ప్రస్తావించి ఒక కేంద్ర సంఘం ద్వారా తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తేవాలన్నారు.

రాజమండ్రి రోటరీక్లబ్ కార్యకర్తల పదవీ స్వీకారం

రాజమండ్రి, జూలై 8—అంతర్జాతీయ రోటరీ క్లబ్ రాజమండ్రి శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ మీర్ ఖుర్షీద్ అలీ (అడ్వొకేటు) పదవీ స్వీకారోత్సవం ఇటీవల జరిగింది. పదవీ విరమణ చేస్తూన్న అధ్యక్షుడు శ్రీ వేలూరి వెంకట్రామయ్య శ్రీ ఖుర్షీద్‌అలీని అభినందించారు. కార్యదర్శి నివేదిక చదివి సమర్పించిన అనంతరం శ్రీ హెచ్. సి. చోప్రా ఉపాధ్యక్షుడ పదవిని స్వీకరించారు. డాక్టర్ ఎస్. ఎస్. ప్రకాశరావు కార్యదర్శిగానూ, శ్రీ తంగిరాల రాయేశు సహాయ కార్యదర్శిగానూ శ్రీలక్ష్మీ సోమేశ్వరరావు కోశాధికారిగాను పదవులు స్వీకరించారు. (స్వ.వి.)

—:o:—

హైదరాబాద్, జూలై 15 : నిన్న హైదరాబాదునుంచి హనుమకొండ వెళుతున్న రోడ్డు రవాణా సంస్థ బస్సును బోసగిరిపల్లి ప్రమాదం సంభవించిన కారణంగా ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డట్లు నేటిప్రకటికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

చేనేత సహకార పరిశ్రమ అభివృద్ధి

చతుర్థ ప్రణాళికలో 12 కోట్లు కేటాయింపు : మంత్రి వెల్లడి

చీరాల, జూలై 15 : చతుర్థ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో చేనేత పరిశ్రమను అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ లోట రామస్వామి పేర్కొన్నారు. ఇటీవల ఇక్కడ జరిగిన గుంటూరు జిల్లా చేనేత సహకార సంఘాల మహాసభకు శ్రీ రామస్వామి ప్రారంభోత్సవం చేస్తూ చేనేత సహకార సంఘాలు బ్యాంకులనుంచి సమితి సౌకర్యం కలుగజేసేందుకు కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ దామర్ల జనార్దనరావు (సంగీతం) సహకార రంగంలోని నూలువిల్లులకు లైసెన్సు మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విలంబన చేస్తున్నందుకు విచారం వ్యక్తపరిచారు.

శ్రీ అర్కల కోటయ్య (ఎం. ఎల్. సి.) మంత్రికి స్వాగతం చెబుతూ గుంటూరు జిల్లాలో చేనేత కార్మికులు అనుభవిస్తూ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

చీరాల సహకార నూలువిల్లు అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్‌లో మరమగ్గాలను నిషేధించాలని, మరమగ్గాలపై ఉత్పత్తి చేసిన వస్త్రాలను, కట్‌పీసులపైన ఎక్సైజు సుంకం విధించాలని, గృహనిర్మాణానికి మంజూరు చేసిన ఋణాలపై వడ్డీ తిరిగివేయాలని తీర్మానించారు.

విస్తృత వివాదంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విజయం పొందినందుకు హర్షం వ్యక్తపరిచారు.

సహకారసంఘాలకు ఆబ్కారీ కంట్రాక్టులు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు

వరంగల్ సభలో మంత్రి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, జూలై 13 : వందల గ్రామాలలోనివేలకు పైన్న పెద్ద గ్రామాలను విడగొట్టి నాలుగైదు గ్రామాలుకలిపి సహకార సంఘాన్ని స్థాపించేందుకూ ఆ సంఘాలకు ఆబ్కారీ కంట్రాక్టు విచ్చేందుకూ

పనివారి నియామకంలో సంయుక్త మండలుల సలహా

కార్మిక నిర్వాహక సంస్థ సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 18

పారిశ్రామిక సంస్థలలో పనివారికి ఉద్యోగాలు యివ్వడం, శిక్షణయివ్వడం, ప్రొమోషన్, సీనియారిటీ మున్నగు విషయాలు నిర్ణయించడం మొదలైనవి కార్మిక యాజమాన్యపు సంయుక్త మండలులను సంప్రదించి చేయడం మేలుఅని, కార్మిక నిర్వాహకసంస్థ పరిశీలక సంఘం సిఫార్సు చేసింది.

రెండవసారి గత గురువారం సమావేశమైన యీ సంఘం కార్మిక సంక్షేమాధికారులు యీ మండలులకు కన్వీనర్‌లుగా వుండవచ్చును అని పేర్కొన్నారు.

యజమానులకు పనివారికి ప్రాతినిధ్యం వుండే సంయుక్త మండలులను యేర్పాటు చేసి పైన పేర్కొన్న పథకాన్ని గట్టిగా అమలుచేయడానికి బాగా నెలకొనివున్న సంస్థలను ఎన్నుకోడం బాగుంటుంది అని భావించారు. మూలకర్మాగారాలు, సిమెంటు, పంచదార కర్మాగారాలు యిందుకు పనికొస్తాయి.

ఇందుకుగాను, యజమానుల తరఫునుంచి ఒక ప్రతినిధి, కార్మికులతరఫున ఒక ప్రతినిధి, ప్రభుత్వంతరఫున ఒక ప్రతినిధి గల ఉప సంఘాన్ని వేయాలి. ఈ సంఘం కనీసం 6 మాసాల కొకసారిజనా సమావేశమై యీ పథకం యెంతవరకూ పనిచేస్తున్నదో సమీక్షించాలి.

సంయుక్త మండలులకు చెందిన మూత్రాలు గల కరువుత్రాలను అన్ని ప్రాంతీయ భాషలలోను అనువదింపజేసి ప్రచారం చేయాలని ఇందుపై ఒక డాక్యుమెంటరీ ఫిల్మ్ తీయాలని కూడా సంఘం సిఫార్సు చేసింది.

ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలు, అన్ని రాష్ట్రాల కార్మిక మంత్రులకు అందజేయాలని, యీ పథకంయొక్క ప్రగతి గురించి, ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలనుంచి, నివేదికలు తీసుకొని పరిశీలించాలని కూడా మాచింపబడింది.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు

కొంతమంది కార్యవర్గ సభ్యుల వ్యతిరేకత

హైదరాబాద్, జులై 18—నిన్న గాంధీ భవన్‌లో ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి శ్రీ బి. చొక్కారావు నిర్వహించిన ఎన్నికలలో ప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌కు శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, శ్రీ ఎ. అప్పారావులు కార్యదర్శులుగానూ, శ్రీ కృష్ణమూర్తి కోశాధికారిగానూ ఎన్నికైనారు.

ఎన్నికైన తర్వాత ఎన్నికైన వారిని ఎ. పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ చొక్కారావులు అభినందించారు.

యువకులలో మంచిపనితనాలను శ్రీ తిమ్మారెడ్డి నిరసించి, యూత్ కాంగ్రెస్‌ను పటిష్టవంతంచేసి, జాతి విద్రోహ శక్తులను ఎదిరించి పోరాడవలసిందిగా శ్రీ తిమ్మారెడ్డి వారికి ఉద్బోధించారు.

తమను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు శ్రీ గోవర్ధన్‌రెడ్డి తన కృతజ్ఞతను వ్యక్తపరిచారు.

తర్వాత సమావేశం శ్రీ అలపాటి వెంకట్రామయ్య మృతికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

యూత్ కాంగ్రెస్ ఎన్నికలను నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారి శ్రీ చొక్కారావు "అక్రమమైన, రాజ్యాంగ బద్ధంకాని" పద్ధతిని అనుసరిస్తున్నారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ కార్యవర్గంలోని కొంత మంది సభ్యులు నిన్న ఎం.ఎల్.ఎ. క్వార్టర్సు వద్ద సమావేశం జరిపి ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

సభ్యులను చేర్చుకోవడానికి, ఎన్నికలను నిర్వహించడానికి ప్రదేశ్ కార్యవర్గానికి మాత్రమే రాజ్యాంగ రీత్యా అధికారం వున్నదని ఈ తీర్మానంలో వుంది.

రాజ్యాంగాన్నిబట్టి, కార్యవర్గం అధికారాలను తనకైతానే ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి సంక్రమింప చేసుకోవడంకార్యవర్గానికి ఆశ్చర్యం కలిగించిందని ఈ తీర్మానం చెప్పింది. ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి నిర్వహించిన ఎన్నికలు "చెల్లనివి" అని, ఈ విషయాన్ని అన్ని జిల్లా యూనియన్‌లు గుర్తించాలని కూడా ఈ తీర్మానం కోరింది.

ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి చర్యను వ్యతిరేకిస్తూ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి గాంధి, సలహా బోర్డు సభ్యులు శ్రీ దినేష్‌సింగ్, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిలకు 32 మంది సభ్యులు టెలిగ్రాంలు పంపారు.

శ్రీ చొక్కారావు నిర్వహిస్తున్న ఎన్నికలను బహిష్కరించాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని బ్లూమింగ్‌టన్ పట్టణంలో ఈ నెల 18 వ తేదీ నుంచి పిల్లల అంతర్జాతీయ వేసవి గ్రామ శిబిర శిక్షణ జరుగుతుంది. దానికి భారతదేశంనుంచి వెళ్ళుతున్న నలుగురు బాలబాలికలు ప్రధాని శాస్త్రిని ఈ నెల 13 న దర్శించారు.

రాజీనామాల పరంపర

గోవాసమస్యపై కేంద్ర వైఖరికి నిరసనగా

బెల్గాం, జూలై 17 : గోవా, మహారాష్ట్ర—మైసూర్ పరిహద్దు వివాదాలపై, కేంద్రం వైఖరికి నిరసనగా, బెల్గాం జిల్లాకు చెందిన ఒక పార్లమెంటు సభ్యుడు, పదకొండుమంది శాసన సభా పరిషత్ సభ్యులు ఆ జిల్లా, తాలూకాల కాంగ్రెస్ సంఘాల సభ్యులు యీమధ్యనే రాజీనామాలు దాఖలు చేశారు.

నేడిక్కడ జరిగిన బెల్గాం జిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశం తీర్మానాన్ని ఆమోదించి పై చర్యతీసుకోబడింది.

ముగ్గురు పిల్లల్ని బలిగొన్న మామిడిపండు

ధుర్బీ, జులై 17 : ఇక్కడకు సుమారు 10 మైళ్ళు దూరంలో ఉన్న ఫుబేర్ గ్రామంలో ఒక ఇల్లాలు కుండలో దాచిపెట్టిన మామిడిపండు, ఆమె పిల్లలు ముగ్గురిని బలిగొన్నది.

ఆ ఇల్లాలు పసిబిడ్డతోసహా సమీపంలోని ఏటికి స్నానానికి వెడుతూ, మామిడి పండును కుండలో దాచిపెట్టింది. ఈ సంగతి పసికట్టిన ఆమె కుమారులు మరో ఇద్దరు, ఆ పండును తీయడానికి ప్రయత్నించారు. అంతకుముందే కుండలో ప్రవేశించిన ఒక విషసర్పం వారి నిద్దరిని కాటువేసింది.

ఈ దారుణమైన వార్త విన్న తల్లి, దిక్కుతోచని స్థితిలో పసిబిడ్డను ఏటి ఒడ్డునే విడిచిపెట్టి, పాదాలపైగా ఇంటికి పరుగెత్తింది.

ఇంట్లో ఇద్దరు కుమారులు చచ్చిపడి ఉన్నారు. ఏటి ఒడ్డున విడిచివచ్చిన పసివాని ఆచూకీ తెలియలేదు. ఆ బిడ్డ పాదం గుర్తులు మాత్రం ఏటివరకూ కనిపించాయి.

కిరసనాయిలు వ్యాపారి అరెస్టు

హైదరాబాద్‌లో ప్రత్యేక గూఢచారి విభాగం చర్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 : కిరోసిన్ ఆయిల్‌ను బ్లాకుమార్కెట్ రేటుకు విక్రయించిన నేరానికి నాంపల్లి రైల్వే యార్డ్‌లోని ఇండో—బర్మా పెట్రోల్ కంపెనీ ఏజంటుగా ఉన్న అగర్వాల్ కంపెనీ మేనేజరు శ్రీ బాలముకుంద్‌గుప్తాను ప్రత్యేక గూఢచారి విభాగంవారు అరెస్టుచేశారు.

ఈ కంపెనీ బ్లాక్ మార్కెట్‌లో కిరోసిన్ ఆయిల్‌ను విక్రయించుతున్నదన్న సమాచారాన్ని సుల్తాన్‌బజార్‌లో ఉన్న కిరోసిన్ ఆయిల్ చిల్లర వర్తకులవల్ల తెలిసింది.

బ్లాక్ మార్కెట్ రేటు ప్రకారము 10 టన్నుల కిరోసిన్ ఆయిల్‌ను కొనుగోలు చేసేటందుకు ఒక 'డీలర్'కు 120 రు.ల కరెన్సీ నోట్లను గుర్తు పెట్టి గూడచారి శాఖవారు పై చెప్పిన కంపెనీకి పంపారు. టిన్ను (18.5 లీటర్లు) ధర కంట్రోలు రేటుప్రకారంరు8.14లు మాత్రమే.

"డీలరు" ఆ డబ్బు ఇచ్చి సరుకు కొనివేసినవెంటనేసూపరింటెండెంట్ శ్రీ నాయుడు ఇన్‌స్పెక్టర్ పద్మారావు, సబ్ ఇన్‌స్పెక్టర్ రాములుగార్ల సహాయంతో ఆ కంపెనీపై దాడి జరిపి శ్రీ గుప్తాను కిరోసిన్ ధరల కంట్రోలు, దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేశారు.

పంచనామా జరిగిన తర్వాత శ్రీ గుప్తానుంచి గుర్తుపెట్టిన నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే యార్డులో ఈ అరెస్టు జరిగింది కనుక, గుప్తాకు రైల్వే పోలీసులకు(నాంపల్లి) వప్పగించడం జరిగింది. దర్యాప్తు జరుగుతోంది.

కుటుంబ నియంత్రణకు శస్త్ర చికిత్సలు

స్త్రీలకంటె పురుషులకు అధికంగా జరుగుతున్న ధోరణి

న్యూఢిల్లీ, జులై 18— అభ్యసనపుశస్త్ర లెక్కల ప్రకారం జనాలను అదుపులో పెట్టేందుకై స్త్రీలకన్నా ఎక్కువగా పురుషులే శస్త్ర చికిత్సను చేయించుకొన్నట్లు తెలియవస్తోంది.

1964 లో జరిగిన 2,64,109 శస్త్ర చికిత్సలలో 75 శాతం పురుషులకే జరిగాయి. 1957 లో 25 శాతం పురుషులు మాత్రమే శస్త్ర చికిత్స చేయించుకున్నారు.

ఆదిలో స్త్రీలే ఎక్కువగా శస్త్ర చికిత్సలు చేయించుకునేవారు. 1960 నుంచి పురుషులు అధిక సంఖ్యలో శస్త్ర చికిత్సలు చేయించుకోవడం మొదలు పెట్టారు.

భారత దేశంలో ఇంతవరకూ పిల్లలు కలుగకుండా శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారి సంఖ్య 10,00,000 గా పుట్టల్లు అంచనాలు తెలియచేస్తున్నాయి. మహారాష్ట్ర, మద్రాసు, గుజరాత్‌లలో శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరిగాయి.

రైతుల ఇళ్ళవద్దకు ఎరువుల సరఫరా

జిల్లా పరిషత్, పంచాయితీ సమితి అధ్యక్షుల సమావేశం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18 : గ్రామ సహకార సంఘాలద్వారా ఎరువులను రైతుల యిళ్ళవద్దకు సరఫరా చేయించే ఏర్పాట్లు జరగాలని జిల్లాపరిషత్ అధ్యక్షుల, సమితి అధ్యక్షుల సమావేశం అభిప్రాయపడింది.

ఈ సరఫరాను సమాజాభివృద్ధి అధికారులు, పంచాయితీ సమితి అధ్యక్షులు, ఎక్స్టెంషన్ ఆఫీసర్లు సహకార సంఘాలచే జరిపించాలని కూడ యీ సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

ఎరువులు పంపిణీ సక్రమంగా జరిగేందుకు తీసుకొనవలసిన చర్యలపై తమ శాఖల అధికారులతో వ్యవసాయం, సహకారం, పంచాయతీరాజ్ శాఖలమంత్రులు చర్చలు జరపాలని కూడా కోరటం జరిగింది.

వివిధ పథకాలకు నిధులు మంజూరు చేయటంలో కలెక్టర్లు చేస్తున్న జాప్యం పట్ల యీ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులు అందే వరకు నిధులను మంజూరు చేయకుండా ఆపివేయటంవలన అనేక ప్రణాళికలు అమలు పర్చకుండా ఉండిపోతున్నవి. ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలి.

ఏజెన్సీ ప్రాంతాలలో వున్న పంచాయతీలకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేకనిధులను కేటాయించాలని యీ సమావేశం కోరింది.

సమాజాభివృద్ధి శాఖ అధికారులకూ, ఎక్స్టెంషన్ ఆఫీసరులకు పంచాయతీరాజ్ పద్ధతిలో సమ్మేళనం లేనందున ఈ పద్ధతిలో పరిపాలనాభివృద్ధిని ప్రచారం చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని కూడ యీ సమావేశం సిఫార్సు చేసింది.

—:o:—

మాస్కో, జులై 18 : ఉత్తరవియత్నాంను సందర్శించవల్సిందిగా ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్‌క్రుమాకు, హనోయ్ నుంచి శ్రీ హెచిమిన్ ఆహ్వానం పంపినట్లు టాస్ ప్రకటించింది.

అధికార భాషగా తెలుగు వినియోగం

చిక్కులను గురించి కలెక్టర్ల చర్చ

హైదరాబాద్ జులై 17 : తెలుగును అధికారభాషగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రవేశపెట్టడంలో గల చిక్కులను జిల్లా కలెక్టర్లు నేటిమరు రెండవరోజు సమావేశంలో చర్చించారు.

సాధ్యమైనన్ని ఎక్కువ స్థాయిలలో కొన్ని ప్రత్యేక విషయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగును ప్రవేశ పెట్టవచ్చునని వారంగీకరించారు.

ఇలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ఆ తర్వాత ప్రవేశ పెట్టవచ్చునని వారు అభిప్రాయపడ్డారు.

బర్మా శరణార్థుల పునరావాసాన్ని గురించి కూడా కలెక్టర్లు చర్చించారు.

శరణార్థులకు శాశ్వత పునరావాసం కల్పించేందుకు రాష్ట్రంలో చిన్న పారిశ్రామిక కేంద్రాలను ప్రారంభించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని వారు నిశ్చయించారు.

ఈరోగా శరణార్థుల బరువు భారాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలూ సమానంగా భరించాలని వారు అభిప్రాయపడ్డారు.

సకాలంలో ఎరువులను సేకరించి రైతులకు పంపిణీ చేయడంలో ప్రస్తుతం నిర్వర్తిస్తున్న చిక్కులను అధిగమించడానికి అవసరమైన చర్యలను గురించి ఈ సమావేశంలో సమీక్షించారు.

ఆర్. టి. సి. చే అదనపు బస్సులు

నేటినుంచీ ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 : నానాటికీ పెరిగిపోతున్న బస్సుప్రయాణీకుల రద్దీ తగ్గించేందుకు జులై 19 నుండి రోడ్డు రవాణా సంస్థ రాత్రుళ్ళలో అదనంగా కొన్ని బస్సులను నడపబోతున్నది.

రాత్రి 7—15 గంటలకు నగర బస్ స్టేషన్‌నుండి షామీర్‌పేట్‌మీదుగా షాద్‌నగర్‌కు ఒక బస్సు వెళ్ళి మళ్ళీ ప్రొద్దున 8—15 గంటలకు తిరిగివస్తుంది.

రాత్రి 7—45 గంటలకు నగర బస్ స్టేషన్‌నుండి ఒక బస్సు బయలుదేరి వరంగల్ వెళ్ళి తిరిగి ఉదయం 8 గంటలకు తిరిగివస్తుంది.

రాత్రి 8—15 గంటలకు నగర బస్ స్టేషన్‌నుండి ఒక బస్సు బయలుదేరి రాణిగంజిమీదుగా గద్వేల్‌కు వెళ్ళి ఉదయం 7—30 గంటలకు తిరిగి వస్తుంది.

రాత్రి 9—30 గంటలకు హయత్ నగర్‌మీదుగా బడా అంబర్‌పేటకు ఒక బస్సు వెళ్ళి తిరిగి ఉదయం 7—05 గంటలకు వస్తుంది.

సాంత్రె

అరెంజ్ బిస్కట్లు ప్రియమైన నారింజ రుచిగలవి

సాంత్రె బిస్కట్ అండ్ బేకరీ లిమిటెడ్, పూనా-1

243 TEL

మాంగనీసు ఎగుమతి పన్నుల పరపతి

కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటనలో వివరణ

న్యూఢిల్లీ, జూలై 17 : ఈ పిదాప ఫిబ్రవరి 28 నుంచి ఎగుమతి అయిన వాటిలో 22 వస్తువులకు రెండు నుంచి పదిహేను శాతం వరకూ పన్నుల పరపతి ఇవ్వబడుతుందని. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది.

జనవరి ఉత్పత్తి దారులకు, ముడి తేయాకు కాక మిగతా ప్యాకింగ్ లేకుండా ఎగుమతి అయ్యే తేయాకు ఎగుమతి దారులకు రెండు శాతం పన్ను పరపతి ఇవ్వబడుతుంది. బొగ్గు, 200 కిలో మీటర్ల దూరం నుంచి గాని అంతకన్నా హెచ్చు దూరం నుంచి గాని ఎగుమతి అయ్యే రజను ఇనుప ఖనిజం, ఖనిజపు ముద్దలు మొదలైన వాటికి పది శాతం పన్నూ పరపతి ఇస్తారు. 48 గాని అంతకన్నా తక్కువ శాతం గాని మాంగనీసు ఉన్న మాంగనీసు ఖనిజం, ఇనుము మాంగనీసు ఖనిజాం మినహా మిగతా ఖనిజాలకు 15 శాతం పన్నుల పరపతి యిస్తారు.

ఎగుమతుల విషయంలో, పన్నుల పరపతి సర్టిఫికేట్‌ల నిచ్చేందుకు, 1965 పైనాన్స్ చట్టంలో ఒక ఏర్పాటు చేయబడిందని, నేడిక్కడ విడుదలైన ఆర్థిక మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది. ఎగుమతుల పన్నుల పరపతి సలహా సంఘం, తన సిఫార్సులను అందజేసింది. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వివరించిన సూత్రాల ప్రకారం, సలహా సంఘం తన సిఫార్సులను రూపొందించింది. సలహా సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

—:o:—

యంత్రంద్వారా సేవింగ్స్ బాంక్ కాతాలనిర్వహణ

కలకత్తా, జూలై 17 : పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ కాతాలను నిర్వహించే యంత్రాలను దేశంలో మొదటిసారిగా ఈ నెల 19వ కలకత్తా జనరల్ పోస్టాఫీసులో కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ప్రారంభోత్సవం చేస్తారు.

అమెరికా నుంచి ప్రత్యేకంగా దిగుమతి అయిన ఒక యంత్రంలో తంతి తపాలా శాఖ ఈ పథకాన్ని ప్రవేశ పెడుతున్నది.

ఈ యంత్రం ఒకేసారిగా పాస్ పుస్తకాలలోను, లెడ్జర్లలోను పద్దులు వేస్తుంది. ఈ పద్దులు సరిగా ఉండేటట్లు కూడా చూస్తుంది.

—:o:—

డబ్బు వాపసు వారం

ఆగస్టులో రాబడిపన్ను శాఖచే ఏర్పాటు

బొంబాయి, జులై 17—1965ఆగస్టు 9 నుండి 13 వరకు "సొమ్ము వాపసువారం" జరుపాలని ఆదాయ పన్ను శాఖ నిశ్చయించింది. ఈ వారంలో ప్రజలకు వాపసు చేయవలసిన సొమ్మును వాపసు చేయటంపై తమ దృష్టిని ఈ శాఖలోని అధికారులు కేంద్రీకరిస్తారు.

వాపసు చేయవలసిన సొమ్మును అధికారులు తమంతట తామే వాపసు చేయిటానికి పూనుకొనవలసి వున్నప్పటికీ, ప్రజలు కూడ తమకు రావలసిన సొమ్ము కొరకు అధికారుల వద్దకు వెళ్లి తమ డబ్బు పొందవలసిందిగా రాబడి పన్ను అధికారులు ప్రజలనుకోరారు.

ఎగుమతి అభివృద్ధి పథకాల కొనసాగింపు

న్యూఢిల్లీ, జూలై 17—

అన్ని ఎగుమతి అభివృద్ధి పథకాలను, కొద్ది మార్పులతో కొనసాగించటానికి, భారత ప్రభుత్వం నిశ్చయించిందని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఎగుమతిదారు, తనకవసరమైన దిగుమతులను పొందే నిమిత్తము, తన ఎగుమతులవల్ల లభించిన విదేశీమారకం తాలూకు బ్యాంకు సర్టిఫికేటు దాఖలు చేయవలసిన నిబంధన పెక్కు ఎగుమతి అభివృద్ధి పథకాలలో ఉన్నది. కొన్ని ఇతర పథకాలలో ఎగుమతిదారు, తన సరుకు ఎగుమతి అయిన అరు నెలలోగా బ్యాంకు సర్టిఫికేటు దాఖలుచేయగలన్న న్యాయబద్ధమైన హామీ ఇస్తే దిగుమతుల అనుమతి లభించేది. ఎగుమతుల అభివృద్ధి పథకాలను క్రమబద్ధం చేయటానికి ప్రస్తుతం ఈ రెండవ ఏర్పాటు రద్దుచేయబడింది.

ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనిక ఉత్పత్తులు కోసం అనుమతించిన కొద్ది స్టెయిన్‌లెస్ స్టీల్ దిగుమతులు విషయంలో, అలా దిగుమతి చేసుకున్న స్టెయిన్‌లెస్ స్టీలును ఇతర ఉత్పత్తి సంస్థలకు పారిశ్రామిక పరికరాలు, శస్త్రచికిత్స పరికరాలు, ఆనుపత్రిలో వినియోగించే వస్తువులు, ఇతర యంత్రాలుమొదలైనవాటిఉత్పత్తికిమాత్రమే బదలాయింపును చేయవచ్చునని, స్టెయిన్‌లెస్ ఇతర గృహ సంబంధ వినియోగ వస్తువులు ఉత్పత్తికి బదలాయించరాదని ప్రస్తుతం నిబంధనలలో ఉన్నది.

వస్త్రాల ఎగుమతి పథకాలలో అద్దంకి రంగుల తయారీకి అవసరమైన రసాయనాలు మొదలైనవాటి దిగుమతులకు దేశంలో తగినంత ఉత్పత్తికాని అద్దకపు రంగులను కొద్దిగా దిగుమతి చేసుకోవటానికి అవకాశమిచ్చారు. ఇప్పుడు దేశములో ఉత్పత్తి పెరిగిన రంగులను ఈ పథకంనుంచి తొలగించి ఈ ఏర్పాటును మరింత పటిష్టం చేస్తున్నారు.

కృత్రిమ పట్టువస్త్రాలు, మేజోళ్లు మొదలైనవాటి ఎగుమతుల అభివృద్ధి పథకాలు యథాతథంగా ఉంటాయి. అయితే, ఈ ఏడాది జనవరి ఒకటినుంచి ప్రవేశపెట్టబడిన 20 శాతం యంత్రాల తప్పనిసరి దిగుమతి ఏర్పాటు ఇప్పుడు వైకల్పికమౌతున్నది. ఎగుమతిదారు తనకు అనుమతించబడిన 70 శాతం కృత్రిమ పట్టునూలు దిగుమతి 20 శాతం యంత్రాలు రెండూ గాని, లేక 20 శాతం యంత్రాలు మాత్రమే గాని, తన కిష్టమైన దానిని దిగుమతి చేసుకోవచ్చును.

ఎగుమతి దిగుమతి కంట్రోలు చట్టం సవరణ

న్యూఢిల్లీ, జులై 17 : దిగుమతులు ఎగుమతుల విషయాలలో, తక్కువ ఎక్కువ "ఇన్‌వాయిసింగ్" చూపడంలాంటి అవినీతి అక్రమ ఆపకతవకలు జరగకుండా ఉండే తీరులో ఎగుమతి—దిగుమతి కంట్రోలు చట్టాన్ని కేంద్రప్రభుత్వం సవరించాలను కుంటున్నదని తెలుస్తోంది.

ఇప్పుడున్న విదేశమారక ద్రవ్య నియమాలను ఉల్లంఘిస్తే, కేవలము జరిమానాలతోవేదలి చేయకుండా అట్టి చర్యలకు పూనుకున్నవారిని, 6 మాసాలు మొదలు 2 సంవత్సరాలదాకా జైలుదుకూడా చేసే అవకాశాలు కల్పించబడతాయని తెలుస్తోంది.

హైదరాబాదులో మణుగు నల్లమందు స్వాధీనం

హైదరాబాదు, జూలై 17 : సుమారు రు 10 వేల విలువయిన ఒక మణుగు నల్లమందును దొంగతనంగా రవాణా చేస్తున్న ఒక రైల్వే ప్రయాణికుని నేడిక్కడ కష్టమ్స్ అధికారులు పట్టుకుని, నల్లమందును స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రయాణికుడు రాజస్థాన్ నుంచి వచ్చినట్లు తెలుస్తున్నది.

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ: మంత్రుల స్థాయి చర్చ

న్యూఢిల్లీ, జులై 17:

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని గురించి ఆంగ్లో-అమెరికన్ నిపుణుల సంఘం చేసిన సిఫార్సులపై ఆయా మంత్రిత్వశాఖల అభిప్రాయాలను పరిదింపు చేసేందుకు ఈ నెల 26 న ఉన్నత స్థాయిన ఆయా మంత్రుల మధ్య సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

ఈ నిపుణుల సంఘం నివేదిక అందిన వెంటనే ఉక్కు గనుల మంత్రిత్వ శాఖ దానికి సంబంధించిన వివిధ మంత్రిత్వ శాఖలకు ఆ నివేదికను పంపింది. సిఫార్సులలోని వివిధ అంశాలను గురించి పరిశీలన జరిపి ఈ నెల 19 లోగా తమ అభిప్రాయాలను తెలియ జేయ వలసినదని కోరారు.

మంత్రుల సమావేశంలో జరిగే చర్చల ఆధారంగా ఉక్కు గనుల మంత్రిత్వ శాఖ తన సిఫార్సులను రూపొందించి, మంత్రివర్గం ఆమోదానికి నివేదించ గలదనీ, ఆ తర్వాత ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రభుత్వ తుది నిర్ణయం ప్రకటించ బడగలదనీ తెలుస్తున్నది.

యంత్ర కొలిమి కేంద్ర ఏర్పాటుపై రెండు సలహా సంస్థలు చేసిన పరిశీలనను గురించి ఆగస్టు 9వ తేదీన మరొక సమావేశం జరుగుతుంది. ఇందులో ఒక కొలిమిని ఆరవ ఉక్కు ఫ్యాక్టరీకి ముఖ్యంగా అభివృద్ధి చేస్తారు.

ఆకాశవాణి:

నాలుగు కేంద్రాలనుంచి నిర్విరామ ప్రసారాలు

సెప్టెంబర్ నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 18 : ఢిల్లీ, మద్రాస్, బొంబాయి, కలకత్తా ఆకాశవాణి ప్రాంతీయ కేంద్రాలలో ఈ ఏడాది సెప్టెంబరునుంచి నిర్విరామమైన ప్రసారాలను ప్రవేశపెట్టాలని ఆకాశవాణి కేంద్ర కార్యక్రమ సలహా సంఘం ఏకగ్రీవంగా సిఫారసు చేసింది.

కేంద్ర సలహాసంఘం గత శుక్రవారం నాడు రేడియో, సమాచార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన సమావేశమైనది.

దేశవ్యాప్త నిర్విరామప్రసారాలకు ఇంకా వేచలను నిర్ణయించలేదు.

ఆకాశవాణిలో వార్తాప్రసారాన్ని అధికం చేయడానికి తీసుకున్న చర్యలను సమావేశంలో వివరించారు. దేశంలో త్వరలో మరి రెండు షార్ట్ వేవ్ ట్రాన్స్‌మిటర్లను ఏర్పాటుచేస్తున్నారు. ఆఫ్రికా, తూర్పు ఆసియా రాజ్యాలకు ఒక విలేఖరిని, పశ్చిమ ఆసియా రాజ్యాలకు ఒక విలేఖరిని నియమించడంద్వారా విదేశ వార్తలను మరింతగా సేకరిస్తారు.

టెలివిజన్ విషయంలో కొన్ని పత్రికలు చేస్తున్న విమర్శను గురించి శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తావిస్తూ టెలివిజన్ ప్రవేశపెట్టడంలో గల లక్ష్యాన్ని తప్పుగా అర్థం చేసుకున్నట్లు కన్పిస్తున్నదని అన్నారు.

అద్భుతప్రభావిలోనే రోదసిలో వార్తాప్రసారాల ఉపగ్రహాలు అనేకం ఉండగలవని, ప్రపంచ విజ్ఞానసంస్థ ఏర్పాటుచేయమన్న విద్యా కార్యక్రమాల ప్రయోజనాన్ని ఈ ఉపగ్రహాలద్వారా మనం పొందవచ్చునని ఆమె చెప్పారు.

ఢిల్లీ టెలివిజన్ కేంద్రం ప్రసారాన్ని 80 మంచి నూరు కిలోమీటర్ల పరిధిలోగల గ్రామీణ ప్రాంతాలకు అందేటట్లు, బొంబాయి కలకత్తా, మద్రాసులలో నెలకొల్పనున్న టి. వి. కేంద్రాల ప్రసారము చుట్టుపట్ల 65 మైళ్ల దూరంవరకు అందేటట్లు చర్యలు తీసుకుంటారు.

వివిధభారతి కార్యక్రమాలపట్ల ప్రజలు ఆసక్తి నానాటికి పెరుగుతున్న విషయాన్ని సలహాసంఘం సభ్యులు అంగీకరించారు. అంబేద్కర్, లిలీ కేంద్రాలను పెద్దవిగా ఏర్పాటుచేయడం ద్వారా వివిధభారతి కార్యక్రమాలను మొత్తం దేశానికి అందజేస్తున్నట్లు సమావేశములో చెప్పారు. అహమ్మదాబాద్‌ను వివిధభారతి ట్రాన్స్మిషన్ కేంద్రంగా రూపొందించగలరు. షిల్లాంగ్‌లో శక్తివంతమైన షార్ట్‌వేవ్ ట్రాన్స్మిటర్ ఏర్పాటుతో వివిధభారతి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలకు అందగలవు.

ఆకాశవాణి ప్రసారం చేసిన ముఖ్యమైన కార్యక్రమాల రికార్డులను వాణిజ్య పద్ధతిలో మార్కెట్‌లో విడుదల చేయాలని సభ్యులు సూచించారు.

పరిమితమైన ప్రయోజనాత్మకమైన ప్రతిపదికపై ఆకాశవాణి, వాణిజ్య ప్రసారాలను నిర్వహించవచ్చునా లేదా అనే విషయమై అభిప్రాయాలను తెలుపవలసిందని శ్రీమతి ఇందిరాగాంధి సభ్యులను కోరారు. ఏర్పాటు చేయబడిన కార్యక్రమాలకు లేదా స్పాట్ అడ్వర్టయిజింగ్‌లకు సంబంధించిన విషయమై సభ్యులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు.

కార్పొరేషన్ సభలో రభస

(1 వ పేజి తరువాయి)

బయలుదేరింది. ఆ గోల మధ్యనే నివేదికపై వోటింగ్ జరుపగా అది వీగిపోయింది.

ప్రతిపక్షాలకు విపరీతంగా అన్యాయం జరుగుతున్నదని శ్రీ గోస్వామి అన్నారు.

ఉపాధ్యక్షుడు సభలో వున్నంతకాలం తాము తిరిగి సభకు హాజరు కాబోమని చెబుతూ శ్రీ సాంబమూర్తి బయటకు వెళ్ళిపోయారు. ఆయనతోబాటుగా శ్రీయుతులు గోస్వామి, పద్మనాభన్, వెంకటేశంలుకూడ సభనుండి బయటకు వెళ్ళిపోయారు.

అప్పుడు "ఇంక్విలాబ్ జిందాబాద్" అంటూ ప్రేక్షకుల గ్యాలరీలనుండి విశేషంగా నినాదాలు వినవచ్చినాయి.

ఈ గందరగోళం సద్దుమణిగిన తరువాత ఉపాధ్యక్షుడు తీర్మానాన్ని వోటింగుకు పెట్టారు. నినాదా వ్యతిరేకించినటంతో తీర్మానం నెగ్గినట్లు ప్రకటించారు.

మీ ధనం సత్వరాభివృద్ధి చెందుటకు మమ్ము సహాయపడ నివ్వండి!

1965 ఫిబ్రవరి 1 వ తేది నుండి సేవింగ్స్ బ్యాంకు అకౌంటుమీద వడ్డీ రేటు 3నుండి 4% కు హెచ్చింపబడినది.

ప్రత్యేక సదుపాయములు

* కాలానుండి గరిష్ఠ మొత్తం తీసుకొనుటలో యెట్టి నిర్బంధములు ఉండవు, మరియు తెలుప నవసరములేదు. డబ్బు తీయడం సంవత్సరమునకు 150 పర్యాయములకు పరి

చైనాతో వాణిజ్యం

జపాన్, అమెరికాల తీవ్ర విభేదాలు

వాషింగ్టన్ చర్చల తర్వాతకూడా సమసిపోని స్థితి

టోక్యో, జూలై 17 :

చైనాతో జపాన్ వాణిజ్యానికి సంబంధించి అమెరికా, జపాన్ లమధ్య మంత్రివర్గ స్థాయిలో జరిగిన చర్చలు నిన్ననే వాషింగ్టన్‌లో ముగిశాయి ఈ సందర్భంలో ఉభయ ప్రతినిధి వర్గాలమధ్యకల అభిప్రాయభేదాలు సమసిపోలేదని పి. టి ఐ విలేఖరి వ్రాస్తున్నారు

చర్చలు ముగిసిన తర్వాత వాషింగ్టన్‌లోను, ఇక్కడకూడా ఒక ప్రకటన వెలువడింది. అమెరికా సంరక్షణ విధానంపై జపాన్ ఫిర్యాదుం ఫలితంగా ఉత్పన్నమైన ద్వైపాక్షిక సమస్యల విషయంలోను, జపాన్—చైనాల వాణిజ్యం కొనసాగింపు విషయంలోను వాషింగ్టన్—టోక్యో మధ్యగల తీవ్ర అభిప్రాయ భేదాలను ఈ ప్రకటనలో యథాతథంగా చిత్రించ లేకపోయారని జపాన్ ప్రభుత్వ వర్గాల వారు పేర్కొన్నారు.

పసిఫిక్ సముద్రంలో జపాన్ స్వేచ్ఛగా చేపలపట్ట సాగించటంపై గల నిషేధాలకు, అదనపు వాణిజ్య రవాణా చార్జీలు కావాలన్న జపాన్ అభ్యర్థనకు సంబంధించి టోక్యో, వాషింగ్టన్‌పై ఫిర్యాదులు చేసింది.

అయినప్పటికీ కమ్యూనిస్టు చైనాతో జపాన్ వాణిజ్యం నెరపడంపై టోక్యో, వాషింగ్టన్‌ల మధ్యగల అభిప్రాయ భేదాలను ప్రకటన వ్యక్తం చేసినదని ఇక్కడ అంగీకరించడం జరిగింది.

ఈ సమస్యపై ఉభయ పక్షాలు తమ అభిప్రాయాలను విస్పష్టంగా చెప్పాయని ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, మంత్రి వర్గ స్థాయీ సమావేశంలో మాట్లాడుతూ, కమ్యూనిస్టు చైనాకు జపాన్ ఋణ సహాయం అందజేయడం, కమ్యూనిస్టు రాజ్యాలకు టోక్యో సహాయం అందడం కాగలదని, కమ్యూనిస్టేతర వర్తమాన దేశాలకు జపాన్ చేసే సహాయం, పూర్తిగా వాణిజ్య పరమైన పద్ధతిపై ఉండరాదని నిర్మొగ్మాటంగా చెప్పినట్టు అధికారపూర్వకంగా వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

వర్తమాన దేశాలకు జపాన్ అందజేస్తున్న సహాయంపై అమెరికా చేస్తున్న విమర్శకు శ్రీరస్క్ వ్యాఖ్య అనుగుణంగావుందని పరిశీలకులు అంటున్నారు.

జపాన్ నుంచి కమ్యూనిస్టు చైనాకు కావలసిన జీవితం కంటే ఎక్కువ సహాయాన్ని ఆశించిన వర్తమాన దేశాలకు వాస్తవమైన సహాయాన్ని చేయవలసిందిగా అమెరికా టోక్యో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జపాన్ కమ్యూనిస్టు రాజ్యాలకు అందజేస్తున్న పద్ధతిలోనే అంత కటినమైన షరతులు లేకుండా కమ్యూనిస్టేతర రాజ్యాలకు కూడా సహాయాన్ని అందజేయాలని శ్రీ రస్క్ సూచించారు.

—:o:—

చైనాపై అణ్వాస్త్ర యుద్ధానికి జాన్సన్ ప్రభుత్వ కాంక్ష

సెనెట్‌లో వేన్ మోర్స్ ఆరోపణ

వాషింగ్టన్, జూలై 17: అమెరికా ప్రభుత్వ విదేశాంగ, రక్షణ శాఖలలో విస్తృత వర్గాలు చైనాపై అణ్వాస్త్ర యుద్ధం జరపాలని కాంక్షిస్తున్నాయని సెనెట్ సభ్యుడు శ్రీ వేన్ మోర్స్ నిన్న విమర్శించారు.

హనూలు కార్య క్రమం ప్రకారం పొగ్గ మెంటు సమావేశాన్ని వాయిదా వేయవలదని, ప్రభుత్వ విధానాలను గమనించే నిమిత్తం సమావేశం కొనసాగాలని ఆయన సూచించారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా పదాతి దళాల సంఖ్యను ఒక వైపున పెంచినూ, మరొక వైపున ఉత్తర వియత్నాంపై విమాన దాడులను క్రమంగా చైనా సరిహద్దు సమీపానికి విస్తరిస్తూన్నారని ఆయన అన్నారు.

ఈ విమాన దాడులు చైనా ప్రాంతంపై జరిగితే చైనా యుద్ధంలో ప్రవేశిస్తుంది.

అప్పుడు చైనాను అదుపులో పెట్టాలంటే ఆ దేశంలోని ప్రధాన పరిశ్రమలు అణ్వాస్త్రోత్పత్తి కేంద్రాలను నిర్మూలించవలసి ఉంటుంది.

—:o:—

అణ్వాస్త్ర నిషేధంపై ప్రపంచ మహాసభ

చైనా ప్రతినిధులకు జపాన్ అనుమతి: వియత్నాం సభ్యులకు నిరాకరణ

టోక్యో, జూలై 17: అణ్వస్త్ర నిషేధం సమస్యపై ఇక్కడ జరుగనున్న ప్రపంచమహా సభలో 24 మందితో కూడిన చైనా ప్రతినిధి వర్గం పాల్గొనడానికి జపాన్ ప్రభుత్వ న్యాయశాఖ అంగీకరించింది. కాని వియత్నాం ప్రతినిధులకు అనుమతినిరాకరించింది.

నైఋతి ఆఫ్రికా ప్రతినిధుల విషయంలో నిర్ణయం వాయిదా వేశారు.

—:o:—

వాషింగ్టన్, జూలై 16 : జెనీవాలో అంతర్జాతీయ నిరాయుధీకరణ మహాసభను లిరిగి జరుపబోవనికి జూలై 27వ తేదీని సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు నిరాయుధీ ఆ టోం సంయుక్త సంఘం ప్రతినిధి తెలియజేశారు.

ఈ నెల 13 వ తేదిన రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ భద్రాద్రి రామాలయ ముఖమంటపం శంకుస్థాపన చేసినప్పుడు రత్న విన్యాసం చేసిన దృశ్యం.

పరిపాలకులపై నిఘా వుంచడం అనుచితం

—శ్రీ చ్యాగ్లా అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 17 :

పరిపాలకులపై నిఘావేసి వుంచడాన్ని, వారిపై పర్యవేక్షణ వుండడాన్ని కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ చాగ్లా విమర్శించారు. పరిపాలకులపై నిఘావేసి వుంచినందువల్ల పరిపాలకులలో నిజాయితీ, సమైక్యత రాదని ఆయన అన్నారు. పరిపాలకులను నమ్మాలి వారిపై వుంచిన విశ్వాసాన్ని వారు వమ్ముచేయరని తమకు నమ్మకం వుందని శ్రీ చాగ్లా అన్నారు.

దురదృష్టవశాత్తు, మంత్రులు తీసు బడ్జెట్‌ముందు, ఆతర్వాత, ఆడిట్ అయిన కున్న విధాన నిర్ణయాలను అమలుజరిపే తర్వాత తనిఖీ జరుగుతోంది.

అదీకాక, ప్రధానమంత్రిత్వశాఖలో జరిగే ప్రతిఖర్చు ఆ శాఖలోవున్న ఆర్థిక సలహాదార్ల అనుమతి పొందవలసివుంది. బడ్జెట్ ఆయిన ఖర్చులో తరచుగా ఆర్థికశాఖ అనుమతిని పొందాల్సి వుంటోంది.

సమర్థతతోకూడిన పరిపాలనకు అవసరమయ్యే నమ్మకం ఈ విధానం మొత్తంలో లేనట్లుగా వ్యక్తమవుతోంది. రాజ్యాంగం క్రింద ప్రజలకు ఇచ్చిన హామీలను నీర్చడానికి, ప్రభుత్వాశయాలను నెరవేర్చడానికి దేశానికి ఈనాడు నమ్మకమైన, సమర్థవంతమైన పరిపాలన అవసరం.

—:o:—

రఘురామయ్య స్వస్థత

న్యూఢిల్లీ, జూలై 16 : కేంద్ర సరఫరా సాంకేతికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, కీళ్ళనొప్పులకు 5 వారాలుగా చికిత్స తీసుకున్న తర్వాత నేడు వెల్లింగ్‌టన్ నర్సింగ్‌హోమ్ నుంచి విడుదలయ్యారు.

కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కే పాటిల్, లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుమ్ సింగ్‌లు వారిని చూసిన వారిలో ముఖ్యులు.

—:o:—

పంచాయితీ రాజ్ శిక్షణ కేంద్రాలు

పరిశీలక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 17—పంచాయితీరాజ్య శిక్షణ కేంద్రాల పనిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. రామచంద్రన్ నాయకుడుగా వుంటారు.

ఈ కమిటీలో ఇంకా శ్రీ పి. ఆర్. చక్రవర్తి, శ్రీమతి సరోజినీ మహిషి (ఇద్దరు పార్లమెంటు సభ్యులే) శ్రీ ఎస్. ఎ. క్వాదిరి, శ్రీ బి. రుద్ర మూర్తి వున్నారు.

నెహ్రూ జీవిత సంగ్రహం

ప్రధాని శాస్త్రి రచన

వారణాసి, జూలై 17 : కాశీ నగరి ప్రచారిణీ సభవారు తయారు చేస్తున్న "హిందీ విశ్వకోశ"లో కీర్తి శేషుడయిన జవహర్‌లాల్ నెహ్రూ జీవిత సంగ్రహాన్ని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అంగీకరించారని తెలుస్తున్నది.

ఈ విశ్వకోశము భారత ప్రభుత్వం తయారు చేయిస్తున్నది.

మద్రాస్-విజయవాడ విద్యుత్ రైలుమార్గం

రైల్వే అధికారుల ఆలోచన

మద్రాసు, జూలై 17 : మదరాసు—విజయవాడ సెక్షన్‌లో రైలు మార్గమును, విద్యుదీకరణ పథకమును వాల్గన పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయం రైల్వే అధికారుల తీవ్ర పరిశీలనలో ఉంది.

తమిళ వాణిజ్య మండలిలో ఉన్నవనిస్తూ దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ బి. సీ. గంగూలీ ఈ విషయాన్ని వెల్లడించారు.

చెంగల్పట్—విల్లుపురం మధ్య విద్యుదీకరణకు సంబంధించిన పని పూర్తి అయిందనీ, మద్రాస్ ఆర్కోణం మార్గమును విద్యుదీకరణ చేసే ఆలోచన లేదని శ్రీ గంగూలీ చెప్పారు. వ్యాసర్పాడిలో పెద్ద గుడ్స్ షెడ్ నిర్మాణం జరుగనున్నదని ఆయన తెలియజేశారు.

రవాణాలో ఆలస్యాలను తగ్గించడానికి సర్వ కృషి జరుగుతోందనీ వచ్చే ఏప్రిల్ నాటికి పరిస్థితి మెరుగు కాగలదని శ్రీ గంగూలీ చెప్పారు.

శ్రీ పి. ఎం. బాలసుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సి.వి. వాసుదేవన్ నివేదికలో రైల్వేస్టేషనుల పేర్లను హిందీ, ఇంగ్లీషు, ప్రాంతీయభాషల్లో వ్రాయించాలని సూచించారు.

భారత వంటకాలు: టాల్బట్ మోజు

న్యూఢిల్లీ, జూలై 17—న్యూయార్కు ప్రపంచసంతలో వున్న భారత విభాగంలో ప్రదర్శిస్తున్న మామూలు వస్తువులనే కాక, భారత తాండూరి కోళ్లను కూడా అమెరికా దేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్బట్ మెచ్చుకున్నారు. ఆయన ఇటీవల భారతీయ విభాగాన్ని సందర్శించి వున్నారు.

భారత విభాగంలోని ప్రాచీన ఆధునిక సంస్కృతుల మేళవింపు భారత్ ఎంతబాగా ప్రదర్శించిందో చూచే అవకాశం తనకు లభించినందుకు తాను సంతోషిస్తున్నానని శ్రీ టాల్బట్ భారతీయ విభాగాన్ని సందర్శించిన తర్వాత న్యూయార్కులో భారత కాన్సుల్ జనరల్‌కు వ్రాశారు.

తాండూరి కోడికూర, తదితర రుచికరమైన భారతీయ వంటకాలు తన కెంతో సంతోషాన్ని కలిగించాయని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు సహాయంపై అమెరికా పునః పరిశీలన

చైనాతో పెంచుకున్న సంబంధాలదృష్ట్యా

కరాచీ, జులై 17 : చైనాతో పాక్ సంబంధాల దృష్ట్యా పాకిస్తాన్‌కు తమ ఆర్థిక, సైనిక సహాయం విషయమై అధ్యక్షుడు జాన్సన్ ఆదేశానుసారం అమెరికా ప్రభుత్వం ఆ మూలాగ్రంగా పునః పరిశీలన జరుపుతున్నట్లు తెలుస్తున్నది

కరాచీకి చెందిన పత్రిక "డాన్" వాషింగ్టన్ విలేఖరి పంపిన వార్తలో పై విషయం ప్రస్థావిత మైనది. ఆ విలేఖరి కథనంలో ఇంకా యిలా వున్నది:—

పాక్ సహాయక సంస్థ సమావేశంలో అమెరికా సహాయంపై వాగ్దానాన్ని వచ్చే సెప్టెంబరు వరకు వాయిదా వేయాలన్న జాన్సన్ ప్రకటనకు పునఃపరిశీలనే కారణం.

చైనాతో స్నేహంతోసహా పాక్—అమెరికన్ సంబంధాలను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం చర్చించాలని అమెరికా ప్రభుత్వం సంకల్పించినట్లు దవుత్య వర్గాలవారు భావిస్తున్నారు.

ఆర్థిక సహాయాన్ని రాజకీయ సమస్యలతో ముడిపెట్టే పక్షంలో అమెరికా పాకిస్తాన్ సంబంధాలు విషమించ గలవు.

కరాచీలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

కరాచీ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థుల ప్రతినిధి వర్గం నిన్న అమెరికా రాయబార కార్యాలయంలో నిరసన పత్రాన్ని అందజేసింది. పాకిస్తాన్‌కు అమెరికా సహాయం వాయిదా పట్ల వారు నిరసన తెలిపారు. పాకిస్తాన్ పార్శ్వభువ్యూ స్వాతంత్ర్యాలు రక్షణ విషయంలో విద్యార్థులు జూపిస్తూన్నారని అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు అండగా నిలిచినట్లు వారు పేర్కొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు మొగపిల్లలు

మంగుళూరు, జులై 17: శ్రీమతి లలిత అనే పేరుగల 26 వ సంవత్సరాల వయస్సుకల ఒక స్త్రీకి ఇక్కడి స్థానిక నర్సింగ్ హోమ్‌లో నిన్న ముగ్గురు మొగ పిల్లలు జన్మించారు.

శ్రీమతి లలిత, ఆమె ముగ్గురు మొగ పిల్లలు క్షేమంగా వున్నారని నర్సింగ్ హోం అధికారులు తెలియ జేశారు. ఈ మొగ పిల్లలు ఒక్కొక్కరు 4 పౌన్లు బరువు వున్నారు. ఇది అమెరు నాల్గవ కాన్పు.

—:o:—

బీహారులో వరదలు

మానవ కల్పితంకాదని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ స్పష్టీకరణ

పాట్నా, జులై 17—ఉత్తర బీహారులోని వరద పరిస్థితిని గురించి కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నిన్న బీహారు ముఖ్య మంత్రి శ్రీ సహాయ్‌తో చర్చలు జరిపారు.

కొన్ని చిన్న రైల్వే వంతెనలను నిర్మాణ వేయడం ద్వారా ఈ వరదలు సంభవించాయని, ఈ వరదలుమానవ కల్పితమేనని కొన్ని వర్గాలు చెప్తున్న విషయం నిజంకాదని డాక్టర్ సింగ్ అన్నారు.

కమ్లా—బాలన్‌లో కనీసపు ఎరుగనంతటి వరదలు రావడంవల్లనే జంగుసిపూర్, లోప్పరోడ్డు మధ్య గండ్లు పడ్డాయని ఆయన వివరించారు. నీటి ప్రవాహానికి అడ్డంగా రైల్వే శాఖ కట్టలు వేయలేదని ఆయన అన్నారు.

నిర్మాణంలో వున్న రైలువంతెనవద్ద నీటి మార్గాన్ని మూసివేసినందువల్లకమ్లా—బాలన్ గట్లకు గండ్లు పడ్డాయని ఇద్దరు రాష్ట్ర మంత్రులు శ్రీ శర్మా, శ్రీ మిశ్రాలు ఆరోపించారు.

తిరుపతి దేవస్థానం బస్సులు: ఘాట్ రోడ్

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జూలై 17 : తిరుపతి దేవస్థానం బస్సులను, ఘాట్ రోడ్డుపై, సాలుసరి బాడుగ తీసుకునే పద్ధతిన, ప్రముఖులైన ప్రైవేట్ బస్సు ఆపరేటర్లకు అప్పగించమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ సూచించినట్లు తెలుస్తున్నది.

టి.టి.డి. ట్రస్టీల బోర్డువారుకూడా ఈ సూచనకు సుముఖంగా ఉన్నట్లు, త్వరలో ఈ విషయంపై నిర్ణయం తీసుకోవచ్చునట్లు తెలుస్తున్నది.

గత అయిదేండ్ల ఆదాయంలో సాలుసరి సగటు ఆదాయమెంతో లెక్కకట్టి, దానిని బట్టి సాలుసరి బాడుగను నిర్ణయించి, తిరుపతి దేవస్థానంవారికి కొన్ని హక్కులను ఉంచుకుని, కంట్రాక్టు పద్ధతిన బస్సులను ఘాట్‌రోడ్డుపై ప్రైవేటు యాజమాన్యము వారికి అప్పగించవచ్చునని కమీషనర్ సూచించినట్లు తెలుస్తున్నది.

దేవాదాయ, ధర్మాదాయ కమీషనరు, టీటీడీ 10 రోజులపాటు తిరుపతి దేవస్థానం పరిపాలనను తనిఖీ చేశారు. దేవస్థానం పరిపాలనా పాలనను మెరుపొందించేందుకు, ముఖ్యంగా దేవస్థానం బస్సుల రవాణా పరిస్థితి మెరుగు పరచేందుకు కమీషనర్ చేసిన సూచనలు తెలుస్తున్నది.

ఐదు సంవత్సరాలపాటు కొత్త విశ్వ విద్యాలయాలు తగవు

ఉన్నవాటినే మెరుగుపరచాలని ప్రణాళికాసంఘ సభ్యుడు థాకర్ సూచన

జైపూర్, జులై 17 :

వచ్చే ఐదేండ్ల కాలంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పరాదనీ, ఇప్పుడున్న వాటినే అభివృద్ధి చేయడానికి తగు చర్యలు గైకొనాలనీ ప్రణాళికా సంఘం సభ్యుడు ప్రొఫెసర్ యస్ థాకర్ సూచించారు.

రాజస్థాన్ విశ్వవిద్యాలయం ఆవరణలో, సాయన శాస్త్రవేత్తల తరగతుల ముగింపు సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు : శాస్త్ర పరిశోధన అత్యంత ప్రధానం. అందుకు తగిన పదుపాయాలను పెరుగు పరచాలి.

ఈ అధ్యయన తరగతులను, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం, జాతీయ, విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి.

—:o:—

ఆలీఘర్ యూనివర్శిటీ ఆర్డినెన్స్‌పై రభస

న్యూఢిల్లీ, జులై 17 : ఆలిఘర్ విశ్వవిద్యాలయం ఆర్డినెన్సుపై జరుగుతున్న ఆందోళన ఎలిపివేయబడాలని ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ముస్లిం నాయకులు అంగీకరించారు.

ఈ సమావేశంలో కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా, దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా కూడా పాల్గొన్నారు. ఈ ఆర్డినెన్సువలన ఆలిఘర్ విశ్వవిద్యాలయం ప్రాథమిక లక్షణాన్ని మార్చే అభిప్రాయం ప్రభుత్వానికి లేదనే విషయంపై విరివిగా ప్రచారం ఇవ్వాలని కూడ ఈ సమావేశంలో అందరూ అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఈ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా కొన్ని వర్గాలు ఇప్పుడు జరుపుతున్న ఆందోళనను విరమించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని శ్రీ చాగ్లా, శ్రీ నందా హెచ్చరించారు. విశ్వవిద్యాలయ నిర్వహణలో మార్పులు ప్రవేశపెట్టందుకే ఆలిఘర్ విశ్వవిద్యాలయం ఆర్డినెన్సు జారీచేయబడినదనీ, విశ్వవిద్యాలయం ప్రాథమిక లక్షణాలను మార్చటం దాని ఉద్దేశ్యం కాదని కేంద్ర మంత్రులు ఇరువురూ చెప్పారు.

ఈ విశ్వవిద్యాలయంలోనికి ముస్లిం విద్యార్థులను చేర్చుకోవటంలో ఇబ్బందులు ఏవయినా ఉంటే వాటిని పరిశీలించటం జరుగుతుందనీ అయితే జాతీయ సంస్థలలో విద్యార్థులను కేవలము ప్రతిభను అనుసరించే చేర్చుకొనవలెనని మంత్రులు చెప్పారు.

ఈ విశ్వవిద్యాలయం పాకిస్తాన్‌కు ఒక కేంద్ర స్థానమని తాము అభిప్రాయపడుతున్నామనే విషయం నిజం కాదని శ్రీ చాగ్లా అన్నారు.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ఒక ముఖ్య విషయము — మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణన్, B.A.;B.L

ప్రఖ్యాతి నిర్ధ వైద్యులు, చర్మ వ్యాధుల నిపుణులు యీ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్లమచ్చలు, చిడుము, పవాయి వగైరా వ్యాధులు గలవారు వారిని సంప్రదించి ఔషధములు పుచ్చుకొనండి.

కాజీపల్లిగూడెం : 19 జూలై శాంతినివాస్, రైల్వే స్టేషన్‌దగ్గర;
రాజమండ్రి : 20 జూలై శాంతినివాస్, మెయిన్ రోడ్;
కాకినాడ : 21 జూలై వసంతవిహార్,
విశాఖపట్నం : 22 జూలై మెరీన్ హోటల్ బీచ్‌రోడ్.

ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

ఈ 5 కారణాలవల్ల
లస్ట్రాల్
అల్యూమినియం పెయింట్
సంరక్షణనిచ్చే సాటిలేని ఫినిష్

* ప్రకాశవంతమగా దగదగ మెరిసే ఫినిష్
* తక్కువ రంగులో ఎక్కువ ప్రదేశానికి వేయవచ్చును
* అతుగుదలను నివారించి అద్భుతంగా పనిచేస్తుంది
* రక్షణనిచ్చి దీర్ఘకాలం మన్నేలా చేస్తుంది
* వాడుక తక్కువ ఖర్చు వల్లనూ

నిశ్చింతగా కొనండి
షాలిమార్ పెయింట్స్
IWTSP 2406



Printed and Published for NageswaraRao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone; Vijayawada; 2667 & 2660.